## నిరంకుశ పాలనకు నిదర్శనం రేవంత్ సర్కార్...
### : ఎన్ఎంసి బిఆర్ఎస్ కార్పొరేటర్లు



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 6,(వుదయం ప్రతినిధి ),బిఆర్ఎస్ పార్టీ నాయకులు హరీష్ రావు, కౌశిక్ రెడ్డిల అక్రమ అరెస్టులకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సెక్రటేరియట్ వద్దగల అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్,17వ డివిజన్ కార్పొరేటర్ ఆగం రాజు ముదిరాజ్, 19వ డివిజన్ కార్పొరేటర్ కాసాని సుధాకర్ ముదిరాజ్ లను ముందస్తు అరెస్టు చేసి బాచుపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్, బిఆర్ఎస్ అధ్యక్షులు, బిఆర్ఎస్ కార్పొరేటర్లు మాట్లాడుతూ నిరంకుశ పాలనకు నిదర్శనం రేవంత్ సర్కార్ అని, ప్రజా పాలన కాదు ఇది నిరంకుశ పాలన అని అన్నారు.
సాధించింది ఏమిలేదు ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి తెలంగాణ ప్రజలను మోసం చేస్తు విజయోత్సవాలు చేయటం సిగ్గు చేటు అని అన్నారు.

# రైతుల సమస్యల పరిష్కారానికే "మీ భూమి - మీ హక్కు" రెవెన్యూ సదస్సు.
### - ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఎల్ఏ పులివర్తినాని.

తిరుపతి జిల్లా,చంద్రగిరి, డిసెంబరు06 (వుదయం ప్రతినిది): రైతుల సమస్యల పరిష్కారానికి "మీ భూమి–మీ హక్కు" రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. చంద్రగిరి నియోజకవర్గ రామచంద్రాపురం మండలం కమ్మపల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు ఎమ్మెల్యే నాని ముఖ్య అతిథిగా విచ్చేశారు. రెవెన్యూ సదస్సులో పాల్గొనటానికి గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే నానికి కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇది ప్రజలందరి ఆశలు, ఆకాంక్షల మేరకు ఏర్పాటైన ప్రజా ప్రభుత్వమన్నరు. మీరు ఏ మంచినైతే కోరుకుని ఆశీర్వదించారో,దానిని నెరవేర్చేందుకు ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందని,అనుక్షణం మీ అందరి మంచి కోసం, అభివృద్ధి కోసం,సంక్షేమం కోసం,రక్షణ కోసం కూటమి ప్రభుత్వం శ్రమిస్తోందని తెలిపారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడంతో పాటు ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించే బాధ్యత చేపట్టిందని, అందులో భాగంగానే గత ప్రభుత్వం ప్రజల భూములకు రక్షణ లేకుండా భయభ్రాంతులకు గురిశచేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్టును కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెండో సంతకంతోనే రద్దు చేశాదని గుర్తు చేశారు. 'మీ భూమి–మీ హక్కు' నినాదంతో భూములకు రక్షణ కల్పించేలా ల్యాండ్ గ్రాబింగ్ (ప్రొహిబిషన్) యాక్ట్ – 2024ను ప్రవేశపెట్టామని,దీనికి కొనసాగింపుగా ఈ నెల 6వ తేదీ నుంచి వచ్చే నెల 8వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో 33 రోజుల పాటు రెవెన్యూ సదస్సులు నిర్వహించడానికి షెడ్యూల్ తయారు చేసిందన్నారు. రైతులకు భూమితో ఉండే అనుబంధం విడదీయరానిదని,ప్రతీ కుటుంబానికి



భూమి అనేది ఒక భరోసా,ఒక ఆస్తి,ఒక భవిష్యత్తు ఆధారమని వివరించారు. బిడ్డల భవిష్యత్తుకు ప్రధాన ఆసరా అని,అందుకే ప్రతి ఒక్కరూ భూమిని ప్రాణంగా చూసుకుంటారని తెలియజేశారు. అయితే గత ప్రభుత్వం 5 ఏళ్ల కాలంలో భూకబ్జాలు, రికార్డుల మార్పు, రీ సర్వే అంటూ రైతులకు కష్టాలు తెచ్చిపెట్టి భయభ్రాంతులకు గురిచేసిందన్నారు. దీంతో ప్రజలు తీవ్ర క్షోభ అనుభవించారని, ఎన్నడూ లేనట్టుగా సృష్టించిన భూ సమస్యల పరిష్కారానికి గ్రామాల్లో రెవెన్యూ సదస్సుల నిర్వహణకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ తలపెట్టారని, దానికి అనుగుణంగా గ్రామాలలో సదస్సులు నిర్వహణ జరుగుతున్నట్లు చెప్పారు. భూ సమస్యలపై బాధితులు ప్రభుత్వం చుట్టూ తిరగడం కాదని, ప్రభుత్వమే ప్రజల వద్దకు వచ్చి సమస్య పరిష్కరించాలనేది రెవెన్యూ సదస్సుల ఉద్దేశమని చెప్పారు. రైతు యొక్క సమస్యలు,భూ కొలతల్లో తేడాలు,సర్వే నెంబర్లలో మార్పులు, వారసత్వం పేర్ల నమోదు, సరిహద్దు సమస్య,భూ విస్తీర్ణంలో తేడాలు,రీసర్వే రికార్డుల్లో నమోదైన తప్పులు,కబ్జాలతో ప్రజలు కోల్పోయిన భూములు, అసైన్డ్,చుక్కల భూముల పరాధీనం వంటి వాటిపై వినతులు తీసుకుని పరిష్కారం చూపుతారని వివరించారు. గత ప్రభుత్వం అహంకారంతో తమ బొమ్మలు ముద్రించుకున్న పాసు పుస్తకాలను రద్దు చేసి, కూటమి ప్రభుత్వం రాజముద్రతో కొత్త పాసు పుస్తకాలు ఇచ్చే ప్రక్రియకు ఇప్పటికే శ్రీకారం చుట్టిందన్నరు. గత ప్రభుత్వం ల్యాండ్ టైటిల్ యాక్ట్ లో సుమారు 1లక్ష 14 వేల ఎకరాల ప్రజల భూమిని జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం లోని ఎమ్మెల్యేలు, మంత్రులు ఫ్రీ హోల్డ్ లాండ్స్ పేరుతో అమ్ముకోవడం జరిగిందని తెలిపారు. వాటి విలువ 14 వేల ఎకరాలు అంటే సుమారు 20 వేల కోట్లు అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గత ప్రభుత్వం హయాంలో భూ సర్వే పేరుతో రాళ్ళు నాటడానికి సుమారు 500 కోట్ల ప్రజాధనాన్ని ఖర్చు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే స్థానిక నాయకులు, గ్రామస్తులను, ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని స్మశాన వాటిక, రహదారి, కాలవలు, వీధి దీపాలు ఇతర సమస్యలు ఎమ్మెల్యేకు తెలిపారు. సత్వరమే పరిష్కారం అయ్యే సమస్యలను పరిష్కరించాలని అధికారులకు దిశా నిదేశం చేశారు. అనంతరం రెవెన్యూ సదస్సుకు విచ్చేసిన గ్రామ ప్రజలు వద్దనుండి విన్నతులు స్వీకరించారు. చంద్రగిరి ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత మొదటి సారిగా కమ్మపల్లి గ్రామానికి ,కమ్మపల్లి ఉన్నత పాఠశాలకు విచ్చేసిన ఎమ్మెల్యేని స్కూలు సిబ్బంది శాలువాతో సత్కరించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో ఎమ్మెల్యే చెట్ల నాటారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజా కోర్టులో శిక్ష తప్పదు...
### : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 6,(వుదయం ప్రతినిధి ),డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో ట్యాంక్ బండ్ వద్ద గల 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించనున్న వర్ధంతి కార్యక్రమంతో పాటు బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులపై ప్రభుత్వ అక్రమ కేసులు, అరెస్టులను నిరసిస్తూ చేపట్టనున్న నిరసన కార్యక్రమానికి వెళుతున్న కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను పోలీసులు హౌస్ అరెస్ట్ (గృహ నిర్బంధం) చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రజా ప్రతినిధులపై ప్రభుత్వం అవలంబిస్తున్న నియంతృత్వ ధోరణిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులను ఎక్కడికక్కడ నిర్బంధం చేస్తూ తమ పాలన ప్రజా పాలన అంటూ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తుందని, కానీ ఆచరణకు సాధ్యం కానీ అబద్ధపు హామీలతో ప్రజల్లో ప్రభుత్వంపై పెరుగుతున్న అసంతృప్తిని తగ్గించలేరని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేయడాన్ని మానుకొని ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరచాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు బిఆర్ఎస్ పార్టీ వదలబోదని, ప్రభుత్వం పాలనను మరిచి ప్రజలను మాయచేయాలని చూస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు.

## ఏ బి సి డి వర్గీకరణ సాధనే లక్ష్యంగా ముందుకు సాగుతాం
### ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పోలే రాజు మాదిగ



కల్వకుర్తి డిసెంబర్ 6( వుద యం ప్రతినిధి )సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ ఏబిసిడి వర్గీకరణ చేయా లని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పోలే రాజు మాదిగ అన్నారు. శుక్ర వారం మండల కేంద్రంలోని గిరిజన భవ నంలో పోలే రాజు మాదిగ అధ్యక్షతన మాదిగ కులస్తుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మబ్బు సాయిలు పోలేరాజు రామస్వా మి మాట్లాడారు.. ఏబి సిడి వర్గీకరణ సాధానే ధ్యేయంగా ముందు కు సాగుతామని అన్నారు. త్వరలోనే కల్వకుర్తి లో మాదిగ కులస్తు లతో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడిలకు లొంగ కుండా సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఏబిసిడి వర్గీక రణను అమలు చేయాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ ద్వారా అందరికీ న్యాయం జరు గుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు జంగయ్య మబ్బు రామరాజు జంగయ్య వెంకటయ్య హరికృష్ణ అశోక్ వెంకటయ్య నాగేష్ రామస్వామి పుల్ల య్య అంజయ్య చంద్రశేఖర్ మల్లేష్ తదిత రులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలి
### పి ఎ సి చైర్మన్ అరికెపూడి గాంధీ



హైదరాబాద్, డిసెంబర్06వుదయం (ప్రతినిధి): అంబేద్కర్ ఆశయాలను యువత ప్రతి ఒక్కరూ ఆచరించాలని వారి అడుగుజాడలలో నడవాలని పి ఏ సి చైర్మన్ అరిగిపూడి గాంధీ అన్నారు. శుక్రవారం అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ పీజే ర్ నగర్లో బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మానవతా మూర్తి అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించాలని ఆయన అన్నారు. ఎంతమందో జీవితాలలో వెలుగును నింపి భారత దేశ ఖ్యాతిని నలుదిసేలా వ్యాపింప చేసిన గొప్ప వ్యక్తిఅని ఆయన కొనియాడారు.
భారతరత్న బిఆర్ అంబేద్కర్ అడుగుజాడలలో ప్రతి ఒక్కరం ముందుకు నడవాలని ,సమ సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, సమ్మారెడ్డి, పాండు గౌడ్, జిల్లా గణేష్, శివరాజ్ గౌడ్, రవి, మారెళ్ళ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుడైన మహోన్నత వ్యక్తి అంబేద్కర్
### ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



సంగెం డిసెంబర్06(వుదయం ప్రతినిధి): ఆశయాలను ఆచరణలో పెట్టి తద్వారా ప్రగతి ఫలాలను సాధించిన నాడు ఆ మానవుడు మహనీయుడు అవుతాడని అతనే సంఘసంస్కర్త రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని పరకాల ఎమ్మెల్యే రేవురి ప్రకాష్ రెడ్డి కొనియాడారు. మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మౌనం పాటించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నవభారత నిర్మాణంలో అంబేద్కర్ పోషించిన పాత్ర విశేషమైందన్నారు. న్యాయవాదిగా, ఆర్థిక శాస్త్రవేత్తగా ఎన్నో ప్రమాణాలు పాటించి తన కోసమే కాదు సమాజానికి మేలు చేసిన మహోన్నత వ్యక్తి అందరికీ ఆదర్శప్రాయుడు అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజకుమార్, ఎంపీడీవో రవీందర్ కాంగ్రెస్ జిల్లా నాయకులు రావుల శ్రీనివాస్ రెడ్డి, పరకాల అధికార ప్రతినిధి జనగం రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చోల్లేటి మాధవరెడ్డి, గుమ్మడి హరిబాబు,
కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్,, కిషన్ సెల్ మండల అధ్యక్షులు అచ్చ నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి భాషిపాక సదయ్య, ఆగపాటి రాజు, పాషా, కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు అప్పల కవిత, గుండెటి రాజేష్, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశ సాధనకు పోరాటం అవసరం



పెద్దపల్లి జిల్లా: డిసెంబర్బీ 6: (వుదయం) ప్రతినిధిడాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల రాజశేఖర్ మాట్లాడుతూ, దళిత గిరిజన జర్నలిస్టులు వార్తలు రాయడమే కాకుండా, అంబేద్కర్ ఆశయాల సాధన కోసం పోరాటం చేయాలన్నారు. మనువాదాన్ని తగలబెట్టిన అంబేద్కర్ ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని రచించారని, అయితే ప్రస్తుతం భారత రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడిందని అభిప్రాయపడ్డారు.
కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అంబేద్కర్ వ్యతిరేకించిన మనువాదాన్ని అమలు చేయాలని చూస్తోందని, రాజ్యాంగాన్ని మార్చడానికి ప్రయత్నిస్తోందని రాజశేఖర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిణామాలు దళితులు, గిరిజనులు, ఆదివాసుల హక్కులకు ప్రమాదంగా మారే అవకాశం ఉందని అన్నారు.
దళిత గిరిజన ఐక్యత కోసం జర్నలిస్టులు కృషి చేయాలని, ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు. అలాగే అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రక్షించడానికి జర్నలిస్టులు సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.
కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి ముఖేష్, సహాయ కార్యదర్శి కన్నూరి అంజి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ అంబేద్కర్ కు ఘనంగా నివాళులర్పించిన బిజెపి నాయకులు రవి కుమార్ యాదవ్



హైదరాబాద్, డిసెంబర్06వుదయం (ప్రతినిధి): భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి అలుపెరుగని కృషిచేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని శేర్లింగంపల్లి అసెంబ్లీ బిజెపి ఇన్చార్జ్ రవి కుమార్ యాదవ్ అన్నారు. శుక్రవారం మసీదు బండ చౌరస్తాలోని బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగ నిర్మాతగా, బడుగు బలహీనవర్గాల నాయకునిగా అంబేద్కర్ ఎనలేని సేవలు చేశారని ఆయన అన్నారు. మనిషి మనిషిగా జీవిస్తూ కులాలకు మతాలకు అతీతంగా ప్రజలందరూ స్నేహభావంతో మెలగాలని ఆయన ఆకాంక్షించారు. భారతీయ జనతా పార్టీ అంబేద్కర్ ఆశయ సాధనలో ఎప్పుడు వెనకడుగు వేయలేదని ఆయన గుర్తు చేశారు. ఎవరు పరిపాలించిన ఎంతమంది నాయకులు మారినా బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అందరూ అనవసరించాల్సిందేనని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రేమ్, బాలరాజు, రాము, ప్రశాంత్, చింటూ, వినోద్, బిజెపి నాయకులు సదానంద్ యాదవ్, ఆంజనేయుల సాగర్, రాజు, పద్మ, కుమార్ యాదవ్, శ్రీకాంత్, నరసింహ, కరణ్, సహదేవ్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## షాద్‌నగర్‌లో బాబాసాహెబ్ అంబేద్కర్‌కు నివాళి

షాద్‌నగర్, డిసెంబర్ 6(ఎ.ఎం.ఎస్): షాద్‌నగర్ నియోజకవర్గంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి నియోజవర్గ అధ్యక్షుడు సొంటె శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఇన్‌చార్జ్ దొడ్డి శ్రీనివాస్ హాజరై ఉద్దేశించి మాట్లాడారు. బహుజనులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలు సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా సమానత్వం సాధించినప్పుడే డాక్టర్ అంబేద్కర్ కి నిజమైన నివాళి సమర్పించిన వారు అవుతామని అన్నారు.

## జిల్లా కార్యదర్శిగా కృష్ణ జాంభవ్

దేవరకొండ, డిసెంబర్ 6(ఎ.ఎం.ఎస్): యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా కార్యదర్శిగా దేవరకొండ మండలం కొండభీమనపల్లి గ్రామానికి చెందిన న్యాయవాది ఎర్ర కృష్ణ జాంభవ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం దేవరకొండలో కృష్ణ మాట్లాడుతూ తనకు వెన్నుదన్నుగా నిలుస్తున్న ఎమ్మెల్యే బాలు నాయక్ కు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కార్యక్రమాలను, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి యూత్ కాంగ్రెస్ ను మరింత బలోపేతం చేస్తానని అన్నారు.

# ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్ నిర్వహించిన మహా పడిపూజ కార్యక్రమానికి హాజరైన ప్రభుత్వ విప్ బీర్ల

యాదాద్రి భువనగిరి / డిసెంబర్ వుదయం ప్రతినిధి : ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్ గురు స్వామి ఆధ్వర్యంలో ఆయన గృహం బొడుప్పల్ లో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వారితో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యేల్లెంల సంజీవరెడ్డి, మోటకొండూరు కి చెందిన అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు గురు స్వామి భాస్కరుని రాఘునాదరాజు,
మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ మధార్ గౌడ్, స్వాములు వంగపల్లి మహేందర్, జీవిలేకపల్లి వెంకట్, తదితరులు పాల్గొన్నారు.



# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు : కలెక్టర్

మెదక్, ( 2024 డిసెంబర్ 06 వుదయం ప్రతినిధి : అర్హులకే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయనున్నట్టు కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద సర్వే నిర్వహణ అర్హులైన లబ్దిదారుల గుర్తింపు కోసం శుక్రవారం మెదక్ కలెక్టరేట్ నుండి, అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, ఈడియం సందీప్ ఇతర మండలాల ఎంపీడీవోలతో సెల్ కాన్ఫరెన్స్ ద్వారా ఇందిరమ్మ ఇండ్ల సర్వే పై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... నిరుపేద మహిళలు, వితంతువులు, దివ్యంగులు, వ్యవసాయ కూలీలు, ట్రాన్స్ జెండర్లకు, గిరిజన, దళిత కుటుంబాల వారికి ఇళ్ల మంజూరీలో ప్రాధాన్యత కల్పిస్తామని అన్నారు. ఎలాంటి అవకతవకలకు తావులేకుండా అర్హులైన వారినే లబ్దిదారులుగా ఎంపిక చేసేలా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ సర్వే యాప్ ద్వారా ఎంపిక చేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలు, మున్సిపల్ డివిజన్లు,



వార్డులలో అధికారులతో కూడిన బృందాలు పర్యటిస్తూ ఇందిరమ్మ ఇళ్ల యాప్ ద్వారా సర్వే నిర్వహణ ముమ్మరంగ కొనసాగుతుందని గడువు తేదీలోగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో వలన ఆదేశించారు. కనీసం 400 చదరపు అడుగుల స్థలంలో ఇంటి నిర్మాణం చేసుకునేలా, ఒక్కో ఇంటికి ప్రభుత్వం ఐదు లక్షల రూపాయల చొప్పున నిధులను లబ్దిదారుల ఖాతాలలో నాలుగు విడతలుగా జమ చేస్తుందని అన్నారు. పేద కుటుంబాల వారికి సైతం సామాజిక గౌరవం కల్పిస్తూ వారి సొంతింటి కలను సాకారం చేయాలనే ఉదాత్తమమైన ఆశయంతో ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అవకతవకలకు ఆస్కారం లేకుండా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నమర్ధవంతంగా సర్వే నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ 68వ వర్ధంతి



భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 06 (వుదయం ప్రతినిధి)మహానుభావుడు, భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా మార్కెట్ సెంటర్లో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్వేచ్ఛ, స్వాతంత్రం, సమానత్వం కోసం తన జీవితాన్ని, కుటుంబాన్ని సర్వస్వంగా అర్పించిన అంబేద్కర్ తుది శ్వాస వరకు భారత పీడిత ప్రజల కోసం పోరాడిన మహనీయుడిగా ప్రశంసలు అందుకున్నారు. తెలంగాణ అమరవీరుల మృతి ప్రాంగణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి కూడా పూలమాలలు వేసి గౌరవించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ, సమాజంలో సమానత్వం సాధించేందుకు ఆయన ఆశయాలను అందరికీ చేరువ చేయాలని ప్రతినిడించారు ఈ కార్యక్రమానికి గూడెల్లి ముఖేష్ ఆధ్వర్యం వహించగా, విశ్వమాత మదర్ తెరిసా సేవా సంస్థ అధ్యక్షులు యాకయ్య, అంబేద్కర్ ఈస్ట్ గూడెల్లి యాకయ్య, మాజీ సర్పంచ్ ఉమ్మడి సాగర్, రాసపల్లి రాజేంద్రప్రసాద్, బీజేపీ చుంచుపల్లి మండల ప్రధాన కార్యదర్శి బడే రమేష్, విజయ్, ఎండీ ఉమర్ ఫారూఖ్, మొగరం శివకుమార్, ఆముదాల కిరణ్, ప్రవీణ్, ఆటో డ్రైవర్ ఎండీ జోసెఫ్, కొంకటి శ్రావణ్ కుమార్, యెంపల్లి ఆకాష్, విజయ భాస్కర్, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

# వివాహా వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన పలువురు ప్రముఖులు






%యాదాద్రి భువనగిరి / మోటకొండూర్ : డిసెంబర్ వుదయం ప్రతినిధి : మోటకొండూరు మండలం లోని అమ్మనబోలుకు చెందిన కోల భానుగౌడ్ – వైష్ణవి ల వివాహం ముత్తిరెడ్డి గూడెం ఫంక్షన్ హాల్ లో జరుగగా మాజీ ప్రభుత్వవిప్ గొంగిడి సునీత, ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్, ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సుధగాని హరి శంకర్ గౌడ్ లు నూతన వదూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మోటకొండూరు మండల బిఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షులు బీస కృష్ణంరాజు గౌడ్, కోల విజయ, బాలరాజు, సెక్రెటరీ జనరల్ ఎర్ర మల్లేష్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బీస బిక్షపతి గౌడ్, కోల నర్సింలు, కోల కృష్ణ,బబ్బూరి సత్యనారాయణ, కాసుల లవన్ రెడ్డి, కోట్ల యాదగిరి, ఆలేటి నవీన్, కానుగుల ఉమేష్, భరత్, భువన్, బండి సాయి, శిగ సాయి కుమార్,తోట్టే బాలకృష్ణ, బాలాజీ, బద్రి, రంగు మహేష్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# గృహ జ్యోతి పథకం విద్యుత్ వినియోగదారుల పాలిట వరం : కలెక్టర్

మెదక్, ( 2024 డిసెంబర్ 06 వుదయం ప్రతినిధి : శుక్రవారం మెదక్ పట్టణం టీఎస్ ఎస్పీడీసీఎల్ కార్యాలయంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు ఆరో రోజులో భాగంగా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో గృహ జ్యోతి పథకంపై కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 1 లక్ష ,26 వేల గృహాలకు 31.36 కోట్ల వరకు గృహ జ్యోతి విద్యుత్ వినియోగదారులు వినియోగించుకున్నారని ,ఇంకను 12,000 మంది గృహ జ్యోతిలో నమోదు కావాల్సి ఉందని విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అధికారులు నియమించి పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామన్నారు వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు 92.72 కోట్లు ఎస్సీ ఎస్టీ వినియోగదారులకు 3.35 కోట్లు , నాయి బ్రాహ్మణులు, రజకులకు 3.22 విద్యుత్ వినియోగం ద్వారా లబ్ధి చేకూరింది అన్నారు.జిల్లాలో వందశాతం గృహ జ్యోతి పథకం అమలైందని చెప్పారు కరెంటు రైతులకు కోతలు లేకుండా నిరంతరాయ విద్యుత్ అందించి సమృద్ధిగా పంటలు పండించడం జరిగిందని పంజాబ్, ఆంధ్రప్రదేశ్,
రాష్ట్రాల కంటే తెలంగాణ రాష్ట్రం ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. రేషన్ కార్డు కలిగి కుటుంబాలకు200 యూనిట్ల వరకు



జీరో బిల్లు అందిస్తున్నట్టు చెప్పారు. పేదల సంక్షేమమే ఎజెండాగా రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారంటీల పథకాలను అమలు చేస్తుందన్నారు. రజకులకు ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు గృహ జ్యోతి ఉచిత విద్యుత్ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. జిల్లాలో 8 సబ్ స్టేషన్స్ కొత్తగా రావడం జరుగుతుందని 25 కెవి, 63, 160 ట్రాన్స్ఫార్మర్స్ లో వోల్టేజ్ నిర్మూలనకు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు సమావేశాలలో మాట్లాడిన విధంగా ప్రభుత్వ పథకాల ద్వారా 500 రూపాయలకు వంటగ్యాస్, ఫ్రీ బస్ గృహ జ్యోతి ద్వారా ఉచిత విద్యుత్ ఈ పథకాల ద్వారా ఒక కుటుంబం నెలకు 10,000 ఆదాయం రాయితీ పొందుతున్నారని చెప్పారు. కరెంటు కోతలు లేకుండా నిరంతరాయ విద్యుత్ అందిస్తూ, విద్యుత్ సమస్యలను ఎప్పటికప్పుడు పునరుద్ధరిస్తూ ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తూ విద్యుత్ శాఖ యొక్క సేవలు అభినందనీయమని కొనియాడారు. జిల్లాల గృహ జ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సూపరిండెంట్ డిస్కం శంకర్, డి ఈ ఆపరేషన్ మెదక్ చాన్ షరీఫ్ బాషా, తూప్రాన్ డి. ఈ ఆపరేషన్ గరుత్మంత రాజు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు



ముధోల్:06డిసెంబర్(వుదయం ప్రతినిధి) భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎ నలేని కృషి చేశారని ముధోల్ తహసీ ల్దార్ శ్రీకాంత్ అన్నారు.శుక్రవారం మం డల కేంద్రమైన ముధోల్ లోని నాయ బాదీ చౌరస్తా వద్ద డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ 68 వ వర్ధంతి ఘనంగా జరు పుకుంటున్నారు.ముందుగా అంబేద్క ర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివా ళులర్పించారు.ఈ సందర్భంగా పలు వురు మాట్లాడుతూ %ా% భారత రా జ్యాంగ నిర్మాత అంబేద్కర్ అందరి వా డని ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని అన్నారు. ఆయ న రచించిన రాజ్యాంగం అందరికీ ఆద ర్శనీయమన్నారు. సమాజంలో అణ గారిన పేద వెనుకబడిన వర్గాలకు సా మూహిక రక్షణ కల్పించిన మహౌన్న త వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ లు గడ్డం సుభాష్, మోహన్ యాదవ్,నాయకులు తాటి వార్ రమేష్, బత్తి నొల్ల సాయి, సిద్ధార్థ యూత్ అధ్యక్షులు ధమ్మపాల్, దళిత సంఘాల నాయకులు మహేందర్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు


# ఈరసరపు యాదగిరి గౌడ్ నిర్వహించిన మహా పడిపూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎంపీ బుర నర్సయ్య గౌడ్



యాదాద్రి భువనగిరి / డిసెంబర్ వుదయం ప్రతినిధి : ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, బిర్లా ఫౌండేషన్ వైస్ చైర్మన్ ఈరసరపు యాదగిరి గౌడ్ గురు స్వామి ఆధ్వర్యంలో ఆయన స్వగృహం బొడుప్పల్ లో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎంపీ బుర నర్సయ్య గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# మాజీ ఉపసర్పంచ్ ప్రభాకర్ గౌడ్ వివాహ వేడుకకు హాజరైన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వైఎస్ఆర్



యాదాద్రి భువనగిరి / డిసెంబర్ వుదయం ప్రతినిధి : వలిగొండ మండల కేంద్రంలోని దొంనురిప్రతాప్ రెడ్డి గార్డెన్ లో మోటకొండూరు మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామ మాజీ ఉపసర్పంచ్ కొమ్మగాని ప్రభాకర్ గౌడ్ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధువారులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మరియు ఆలేరు నియోజకవర్గ సీనియర్ నాయకులు యెల్లంల సంజీవరెడ్డి. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముత్తిరెడ్డిగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్, కేజీబీవీ లను ఆకస్మికంగా తనిఖీ

మెదక్, ( 2024 డిసెంబర్ 06 వుదయం ప్రతినిధి : చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్, కేజీబీవీలను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మోడల్ స్కూల్, కేజీబీవీ లలో ఉన్న ప్రతి విద్యార్థి సమగ్రాభివృద్ధికి అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శుక్రవారం చిన్న శంకరం పేటలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్ మోడల్ స్కూల్, కేజీబీవీ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు, వంట గది, భోజన శాల, డార్మెంటరీ లను తనిఖీ చేసిన కలెక్టర్ విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో ఉన్న ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వారి సమగ్ర అభివృద్ధికి అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. స్టోర్ రూమ్, కూరగాయల నాణ్యత, పప్పు దినుసులు, విద్యార్థినిలకు వడ్డించే ఆహారపార్థాలను కలెక్టర్ పరిశీలించారు. తరగతి గదులలో విద్యార్థినుల సామర్థ్యాలను



పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 105 సంక్షేమ, రెసిడెన్షియల్, పాఠశాలలు, వసతిగృహాల్లో, 1000 అంగన్వాడి సెంటర్లు, 921 ఉన్నత, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు కలవని వీటన్నిటిని పటిష్ట పర్యవేక్షణకు జిల్లాస్థాయిలో అదనపు కలెక్టర్, డివిజనల్ స్థాయిలో ఆర్డీవో, మండల స్థాయిలో ప్రత్యేక అధికారులతో కమిటీలు ఏర్పాటు చేసి అన్ని సంక్షేమ పాఠశాలలతో పాటు, అంగన్వాడి సెంటర్స్, ప్రభుత్వ పాఠశాలలను తనిఖీలు నిర్వహించి ప్రభుత్వం ద్వారా ప్రత్యేక ప్రొఫార్మాలో పాఠశాలలో ఏర్పడిన సమస్యలను పొందుపరిచి ఆ నివేదికల ఆధారంగా లోటుపాట్లను సవరించుకొని విద్యార్థులకు గుణాత్మక విద్య, పరిశుభ్రతతో కూడిన మెనూ అందిస్తున్నామన్నారు. ఆహార పదార్థాలు, కూరగాయలు పప్పు దినుసులు, కాలం చెల్లినవి ఎట్టి పరిస్థితుల్లో వాడకూడదని అలాంటి వస్తువులు వాడటం వల్ల విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ జరిగే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో వంట ఉండే విధానంలో వడ్డించే విధానంలో సమూల మార్పులు కనపడాలని, వంట వండిన తర్వాత ఆహార పదార్థాలను టెస్టింగ్ చేసిన తర్వాత విద్యార్థులకు వడ్డించాలని ఇలా జరిగిన పక్షంలో ఆహారంలో ఏమైనా నాణ్యత లోపిస్తే ముందుగానే గుర్తించి దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవచ్చు అన్నారు. జిల్లాలో అన్ని సంక్షేమ పాఠశాలలు ఉన్నత పాఠశాలలు, అంగనవాడి సెంటర్లలో క్షేత్రస్థాయి పర్యటనలు మెనూ విషయంలో విద్యార్థుల ద్వారా సానుకూల స్పందన కనబడుతుందని పరిస్థితులన్నీ చక్కదిద్దుకొని ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలతో పాటు నాణ్యమైన మెనూ విషయంలో కూడా ఎటువంటి సమస్యలు లేవని కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి పై రెగ్యులర్ గా చెక్ అప్ చేయాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఉపాధ్యాయుడిలా మారి పాఠశాలలోని తరగతి గదిలో విద్యార్థుల విద్యా సామర్థ్యాలను కలెక్టర్ పరీక్షించారు. ఈ కార్యక్రమంలో చిన్న శంకరంపేట ఎమ్మార్వో మాన్నాన్, ఎంపీడీవో సంబంధిత ప్రిన్సిపల్స్ తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ ఘటనపై డిఈఓ రాధా కిషన్ ఆరా

మెదక్, ( 2024 డిసెంబర్ 06 వుదయం ప్రతినిధి : రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బుధవారం పదవ తరగతి విద్యార్థిని భవనం పై నుండి పడి తీవ్ర గాయాలైన విషయం తెలిసిందే. ఈ సంఘటన నిరసిస్తూ కోమటిపల్లి గ్రామస్తులు, విద్యార్థిని బంధువులు కస్తూర్బా బాలికల విద్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. విద్యార్థినికి తగిన న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. సంఘటనకు



సంబంధించి పూర్తి వివరాలు తెలుసుకునేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా విద్యాధికారి రాధా కిషన్ కస్తూర్బా బాలికల విద్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... బాలిక ప్రమాదవశాత్తు భవనం పై నుండి జారిపడిన ఘటనకు సంబంధించి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించినట్టు ఆయన తెలిపారు. బాలికకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గాంధీ ఆసుపత్రిలో మెరుగైన వైద్య చికిత్స అందిస్తున్నామని



త్వరలోనే బాలిక కోలుకొని తరగతులకు హాజరవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ జిల్లా, వైద్యాధికారి గాంధీ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని అందిస్తున్నామని తెలిపారు.

ఈ సంఘటనకు సంబంధించి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రామాయంపేట పోలీసులు పూర్తి విచారణ జరిపిస్తున్నారని ఈ ప్రమాదానికి కారణమని ఎవరైనా దోషులు తేలితే వారిని కఠినంగా శిక్షిస్తామన్నారు.

# ధర్మపురిలో భారత రాజ్యాంగ నిర్మాత డా. అంబేత్కర్ వర్ధంతి వేడుకలు

## -అంబేద్కర్ కు ఘన నివాళి దళిత సంఘాల నాయకులు






ధర్మపురి డిసెంబర్ 06(వుదయం విలేకరి):భారత రాజ్యాంగం నిర్మాత డా.బి ఆర్ అంబేత్కర్ 68వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం పట్టణంలోని అంబే త్కర్ చౌరస్తా లో దళిత సంఘాల అధ్వర్యం లోఅంబేత్కర్ కు నివాళులర్పించగా ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటీచైర్మన్ చిలుముల.లావణ్య లక్ష్మణ్ పాల్గొని పూలమాలలు వేసి ఘన నివాళు లర్పిం చారు .ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య మాట్లాడుతూ అంబే ద్కర్ రాసిన భారత రాజ్యాంగం ద్వారానే అణగారిన అట్టడుగు వర్గాలకు న్యాయం జరుగుతుందని,అంతే కాకుండా అంబేద్కర్ రాజ్యాంగంలో ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని అన్నారు.నేటి యువత అంబేద్క ర్ ను ఆదర్శంగా తీసుకు ని,ఆయన ఆశయ సాధన కు కృషి చేయాలని ఆయన చేసిన సేవలను కొనియా డారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పి రాష్ట్ర కో ఆర్డినేటర్ ఇన్గం.వెంకట స్వామి,మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ సంగ.నరసిం హులు, వేముల.రాజేష్, జక్కు.రవీం దర్,తరల్ల. కార్తీక్,షబ్బీర్, చీపిరిశెట్టి రాజేష్,అప్పం తిరుపతి, పారపెల్లి రాజమల్లయ్య, దుర్గం రవీందర్, మొలుగూరి రమేష్, అనంతుల లక్ష్మణ్,కట్ట.లక్ష్మణ్, దాసరి పురుషోత్తం,బొల్లరపు.పోచయ్య,బతిని.నరేష్, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాలెం వెంకన్న స్వామి వారికి కిలోన్నర వెండి ముడుపులు సమర్పణ



నాగర్ కర్నూల్ డిసెంబర్ 06(వుదయం ప్రతినిధి) జిల్లా లోని బిజినపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలోగల వెలసిన శ్రీ అలర్మేల్ మంగా సమేత వేంకటేశ్వర స్వామి వారికి హైదరాబాద్ పటన్ చెరువుకు చెందిన నల్లేటి యుగేందర్,సఖిత,నల్లేటి నాగరాజు,సుగుణ కుటుంబ సభ్యులు శుక్రవారంనాడు ఆలయం లో శ్రీస్వామివారికి కిలోన్నర వెండి ఆభరణాలు ముడుపులు సమర్పించారు.ఆలయ ప్రధాన అర్చకులు కురవి రామానుజచార్యులు భక్తులు అందజేసిన వెండి ముడుపులను స్వీకరించి, ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారిఅభిషేకానికి సుగంధ ద్రవ్యాలు,పూజ సామాగ్రికుటుంబసభ్యులు అందజేశారు.వెంకన్న స్వామివారికి అందజేసిన వెండి ముడుపుల విలువ సుమారు లక్షల యాభైవేలు రూపాయలు ఉంటుందన్నారు.వెండి బిందె,4చెంబులు ఇతర ముడుపులు స్వామివారి ఆరాధనకు,ఇతర సేవలు, కైంకర్యాలకువినియోగిస్తామని అన్నారు.అర్చకులు కుటుంబ సభ్యులపేరిట స్వామివారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. దాతలకు స్వామివారి కృపా కటాక్షంఎల్లవేళలా ఉండాలని వేద ఆశీర్వచనం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు జయంత్, చక్రపాణి,ఆలయ సిబ్బంది,బాబయ్య, పురుషోత్తం,దాతలు కుటుంబ సభ్యులు రాధా గోవిందా,హరిశృతి పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభను ప్రయోగాలతో వెలుగులోకి తీసుకురావాలి జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్



నాగర్ కర్నూల్ డిసెంబర్ 06(వుదయం ప్రతినిధి)ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను పరిశోధన, పరిశీలన, ప్రయోగాత్మక, సామర్థ్యాలను వెలికితీయడానికి భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు కీలకపాత్ర పోషించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎ. రమేష్ కుమార్ అన్నారు.

శుక్రవారం జిల్లా ఫిజికల్ సైన్స్ ఫోరం సభ్యులు నూతన డిఇఓ రమేష్ కుమార్ ను కలిసి ఫిజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా ఉన్నత పాఠశాలల్లో నిర్వహిస్తున్న కార్యక్రమాలను జిల్లా అధ్యక్షుడు నాగరాజ్, ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి వివరించారు. ఈ సందర్భంగా డిఇఓ భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు అమలుపరుస్తున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ....

భవిష్యత్తు నిర్మాణంలో శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ప్రభుత్వ పాఠశాలాల విద్యార్థులు రాణించేలా గ్రామీణ ప్రాంత ఉన్నత పాఠశాలల నుండే విద్యార్థుల ప్రతిభను గుర్తించి, మెరుగైన సలహాలు సూచనలు అందించి భావి శాస్త్రవేత్తలుగా రాణించేందుకు భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, అందుకు అనుగుణంగా భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు కృషి చేయాలని డిఇఓ రమేష్ కుమార్ సూచించారు.

ఈ కార్యక్రమంలో ఫిజికల్ సైన్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు నాగరాజ్ ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి ఫోరం సభ్యులు జహీర్, నిరంజన్, గోపాల్ రెడ్డి, తిరుపతిరెడ్డి, వెంకటేశ్వర్ల శెట్టి సెక్టోరల్ అధికారిని శోభారాణి జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్ రావు తదితరులు పాల్గొన్నారు

# మహిళలు ఆత్మస్థైర్యం కోల్పోకుండా ధైర్యంగా హక్కులను కాపాడుకోవాలి






సంగెం డిసెంబర్06(వుదయం ప్రతినిధి): వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యం. సాయికుమార్ సూచనలను అనుసరించి, న్యాయ సేవా సదన్ లో మహిళలా చట్టాలు-మహిళలు, బాలికల సంక్షేమం విషయం పై అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గ్రామ స్థాయి మహిళా సహాయ కమిటీలకు వరంగల్ జిల్లా న్యాయసేవాధికార సంస్థ లో ఏర్పాటు చేసిన క్షేత్ర సందర్శన కార్యక్రమంలో ఛీఫ్ లీగల్ ఏయిడ్ కౌన్సిల్ ఆర్.సురేష్ పాల్గొని మాట్లాడుతూ మహిళలు కుటుంబం లోని అందరి శ్రేయస్సు కోసం ఆలోచిస్తారని, భాధ్యతలు, పనులతో కష్టపడతారని గుర్తు చేసారు. మరి అలాంటి మహిళలు తమ నైపుణ్యాలు, విద్య మీద దృష్టిపెట్టాలని సూచించారు. తప్పనిసరిగా వ్యక్తిగతం, సామాజిక, ఆర్థిక, అభివృద్ధి సాధించాలని అన్నారు. గ్రామాలలో మహిళ లు సమస్య లను కూడా ఎదుర్కొనే విధంగా ఉ ండాలని, మీరు కమిటీల ద్వారా వారికి సహాయ సహకారాలు అందించాలని అన్నారు. సమస్య లలో ఉన్న మహిళలకు అండగా చట్టాలు, ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థ లు ఉన్నాయని వాటిని ఉపయోగించు కోవాలని అన్నారు. మహిళ లపై హింస సమాజంలో, కుటుంబంలో, పనిచేసే చోట జరుగుతున్న ప్పటికీ మహిళలు మౌనం గా భరిస్తున్నారని అన్నారు. సమస్యలలో, హింసకు గురైన మహిళలకు మనం ఉన్నామనే ధైర్యం ఇవ్వాలని అన్నారు. సమాజం లో మహిళపై హింసను సహించకుండా ఎదిరించినప్పుడే హింస ను నివారించవచ్చు అని అన్నారు. ఎటువంటి న్యాయ సహాయ సహకారాకైనను న్యాయ సేవాధికార సంస్థలను సంప్రదించి, న్యాయం పొందవలసిందిగా కోరారు మరియు మహిళా చట్టాలు, డి.ఎల్.ఎస్.ఏ. ఉచిత న్యాయ సహాయం ఎవరికీ అందిస్తుందో వివరించారు. సర్వోదయ సంస్థ కార్యదర్శి డా. పల్లెపాడు దామోదర్ మాట్లాడుతూ మహిళలకు సహకరించే వ్యవస్థలపై అవగాహన ఉన్నప్పుడే పరిష్కారం సాధ్యం అని అన్నారు. న్యాయ పరం గా చట్టాలు, అత్యవసర పరిస్థితులలో రక్షణ, ఆశ్రయం కల్పించే వ్యవస్థ లు ఉన్నాయని వీటి ఆధారం తో మహిళలు మంచి భవిష్యత్ ఏర్పర్చు కోవాలని అన్నారు. సర్వోదయ సంస్థ స్త్రీ శిశు అభివృద్ధి సంస్థ సహకారం తో హనంకొండ జిల్లాలో సఖి కేంద్రం ను నిర్వహిస్తు భాధిత మహిళలకు అండగా నిలుస్తోంది అని, గీసుగొండ, సంగెం మండలం లో గ్రామస్థాయి లో ప్రజలకు లింగాధారిత హింస పై అవగాహనా కల్పించి, సహకార వ్యవస్థ లను తెలియజేసి హింసా రహిత సమాజ ఏర్పాటు కు కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో గీసుగొండ మహిళా సహాయత కమిటీ సభ్యులు, సర్వోదయ సంస్థ నుండి కవిరాజ్, ఇందిర, రవీందర్, అక్తర్, వనిత, ఆశ కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్ట్ లతో బిఆర్ఎస్ ను ఆపలేరు...

## : కౌన్సిలర్ మహేందర్ యాదవ్



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 6,(వుదయం ప్రతినిధి ),అక్రమ అరెస్ట్ లతో కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ ను ఆపలేరని దుండిగల్ మున్సిపాలిటీ 9వ వార్డు కౌన్సిలర్ మహేందర్ యాదవ్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు ట్యాంక్ బండ్ దగ్గర అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నాకు పిలుపు నిచ్చిన నేపథ్యంలో దుండిగల్ మున్సిపల్ 9వ వర్డ్ కౌన్సిలర్ మహేందర్ యాదవ్ ను వారి అనుచరులను అక్రమంగా ముందస్తు అరెస్ట్ చేసి దుండిగల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మహేందర్ యాదవ్ మాట్లాడుతూ నిరంకుశ పాలనకు నిదర్శనం రేవంత్ సర్కార్ అని, ప్రజా పాలన కాదు ఇది నిరంకుశ పాలన అని, ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి తెలంగాణ ప్రజలను మోసం చేస్తు ప్రజాధనాన్ని వృధా చేస్తు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో విజయోత్సవాలు చేయటం సిగ్గు చేటు అని అన్నారు.

ఈ అరెస్ట్ లో బిఆర్ఎస్ నాయకులు శ్రీకాంత్ యాదవ్, బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి



నాగర్ కర్నూల్ డిసెంబర్ 06(వుదయం ప్రతినిధి) భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి భారత రత్న డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ గారి వర్ధంతి పురస్కరించుకొని శుక్ర వారం నాడు శ్రీరామ సేన వెల్ఫేర్ సొసైటీ నాగర్ కర్నూలు కార్యాలయం లో అధ్యక్షులు తీగల భాస్కర్ ఘన నివాళులు అర్పించినరు.బాబా వారి సేవలు చిరస్మరణీయం అని,జాతి మరువలేనిదని అన్నారు.ఇట్టి కార్యక్రమం లో కమిటీ ఉపాధ్యక్షులు ఏటిగడ్డ శ్రీనివాసులు కార్యదర్శి న్యాయ సలహాదారులు అడ్వకేట్ గుర్రము శ్రీనివాసులు సభ్యులు. మల్లేష్. మురళి, గణేష్. నీరంజన్,ఆంజనేయులు, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట్ బీజేపీ అధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ...

## -నివాళులర్పించిన దాసి నాగరాజు




కుత్బుల్లాపూర్, డిసెంబర్ 6,(వుదయం ప్రతినిధి ),నిజాంపేట్ లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిజాంపేట్ బీజేపీ అధ్యక్షులు భిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసి నాగరాజు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని దేశానికి ఒక పటిష్టమైన రాజ్యాంగ వ్యవస్థ ఉండాలని గ్రహించి అహర్నిశలు పాటుపడి దేశం గర్వించే విధంగా భారతదేశానికి రాజ్యాంగం అందించారని, నేడు మన రాజ్యాంగం ప్రపంచ దేశాల మన్ననలు పొందుతున్నదని అన్నారు. ప్రజల మనిషి అయిన అంబేద్కర్ పట్ల ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం వ్యతిరేక విధానాలు అవలంభించేదని గుర్తు చేశారు. ప్రతీ ఒక్కరూ అంబేద్కర్ జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకుని ఆయన ఆశయాలన కొనసాగించాలని పిలుపునిచ్చారు. చేవెళ్లలో కాంగ్రెస్ ఎస్సీ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనట్లైతే ఎస్సీ మోర్చ ఆధ్వర్యంలో భవిష్యత్‌లో ఆందోళనలు నిర్వహిస్తామని దాసి నాగరాజు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిల్డర్ సెల్ కన్వీనర్ పద్మప్రసాద్, ఎస్సీ మోర్చ నాయకులు కొంకి రాము, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ కార్యవర్గ సభ్యులు కొనాల కిరణ్, రాజు, జాని, పాండు, ఓవష్ తదితరులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్ అభివృద్ధే నా లక్ష్యం

చార్మినార్, డిసెంబర్ 6(ఎ.ఎం.ఎస్): షాద్‌నగర్ అభివృద్ధే నా లక్ష్యమని త్వరలోనే ఇంటర్నేషనల్ స్కూలు తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నానని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. ఇప్పటికే నియోజకవర్గానికి 457. 97 కోట్లు నిధులు తెచ్చనని పెండింగ్ లో ఉన్న ప్రతి పాదనలు 205. 2 కోట్లు గత ప్రభుత్వం వదిలేసిన రూపాయలు 70. 5 కోట్లు పనులు ప్రారంభంచామన్నారు. నియోజకవర్గంలో మొత్తం 733. 67 కోట్ల పనులు కొనసాగుతున్నాయని శుక్రవారం షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.

# బస్తి, వెల్నెస్ సెంటర్ ను తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ అప్పయ్య



హనుమకొండ, డిసెంబర్ 06(వుదయం జిల్లా ప్రతినిధి) : హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ అప్పయ్య పూరిగుట్టలోని బస్తీ దవాఖాన జిఎంహెచ్ లోని వెల్నెస్ సెంటర్లను తనిఖీ చేశారు.పూరిగుట్ట బస్తి దావకానలో ప్రజలకు అందిస్తున్న సేవలను పరిశీలించి చికిత్స కోసం వచ్చిన వారితో మాట్లాడటం జరిగింది. పట్టణ పరిధిలోని స్లమ్మిరియాలలో ప్రజలకు మెరుగైన సేవలందించే లక్ష్యంతో ప్రారంభించిన బస్తీ దావకాన లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని మందుల కొరత లేకుండా చూడాలని అలాగే ఆరోగ్యానికి సంబంధించిన అవగాహన కూడా వారికి కలిగించాలన్నారు .అలాగే సాయి సేవ ట్రస్ట్ వారునిర్వహిస్తున్న ఓల్డ్ ఏజ్ హోం సందర్శించి అక్కడ ఉన్న వృద్ధులతో మాట్లాడి వారికి అవసరమైనటువంటి సేవలు అందించాలని వైద్యాధికారికి సూచించారు.హనుమకొండ ప్రసూతి ఆస్పత్రి ఆవరణలో ఉన్న ఎంప్లాయిస్ అండ్ జర్నలిస్ట్ వెల్నెస్ సెంటర్ ను సందర్శించి అక్కడ ప్రతి విభాగాన్ని పరిశీలించారు .ఓపిలో అందుతున్న సేవలను అలాగే ఫార్మసీలో అందుబాటులో ఉన్న మందులను స్టాక్ రిజిస్టర్ను పరిశీలించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందుల కొరత లేదని ,గైనకాలజీ డెంటల్ ,రేడియాలజీ ,కార్డియాలజీ సేవలు అందిస్తున్నారని, ముగ్గురు మెడికల్ ఆఫీసర్లలో ఒకరు ప్రసూతి సెలవులో ఉండగా ఇద్దరు ఉ ద్యోగానికి రిజైన్ చేశారని ,జిల్లా కలెక్టర్ గారి ఆదేశానుసారం ఒక మెడికల్ ఆఫీసర్ని తాత్కాలికంగా డిప్యూటేషన్ పై పంపించడం జరిగిందని ఈహెచ్ఎస్ నియమాలక అనుగుణంగా ఇద్దరు మెడికల్ ఆఫీసర్లను భర్తీ చేయడం జరుగుతుందన్నారు .రిటైర్డ్ అయిన ఉద్యోగులు ,జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులతో మర్యాదగా వ్యవహరిస్తూ వారికి అవసరమైన సేవలు మరియు ఫాలోఅప్ సేవలు అందించాలని డాక్టర్లు మరియు సిబ్బందిని ఆయన ఆదేశించారు. -జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి హనుమకొండఅన్ని పత్రికలలో ప్రచురణ , ప్రసార నిమిత్తం డి పి ఆర్ ఓ గారి ద్వారా సమర్పించనైనది

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

## టిడిపి పరకాల నియోజకవర్గం కన్వీనర్ కందుకూరి నరేష్



సంగెం డిసెంబర్06(వుదయం ప్రతినిధి): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలని పరకాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ కందుకూరి నరేష్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా హనుమకొండ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి మౌనం పాటించే ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో ఏ దేశానికి లేని మహోన్నతమైన రాజ్యాంగాన్ని భారతదేశానికి బాబాసాహెబు అంబేద్కర్ అందించారన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని కులాలు, మతాలు ఉన్నటువంటి భారతదేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బాబా ఖాదర్ ఆలీ, కాగితాల జయశంకర్, నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రాయపర్తి దొంగలను రిమాండ్ కు పంపిన వరంగల్ పోలీసులు

- దొరికింది ముగ్గురు...పరారీలో నలుగురు
- ప్రధాన నిందితుడు సైతం పరారీలో
- త్వరలో పట్టుకుంటమంటున్న పోలీసులు
- 13కోట్ల 61లక్షలు విలువ గల బంగారు ఆభరణాలు చోరీ...
- కోటి ఎనభై లక్షల విలువ రికవరీ
- ప్రత్యేక బృందాలతో గాలింపు...ఫలితం వస్తుందని ఆశాభావం
- వివరాలు తెలిపిన సీపీ అంబర్ కిషోర్ ఝా





వరంగల్, డిసెంబర్ 6,వుదయం ప్రతినిధి:గత నెల 18వ తేది రాత్రి జిల్లాలో రాయపర్తి మండల కేంద్రంలో ఉన్న ఎస్బిఐ బ్యాంకులో జరిగిన దొంగతనానికి పాల్పడిన దొంగలను వరంగల్ పోలీసులు పట్టుకున్నారు.అందుకు సంబంధించిన వివరాలు సీపీ అంబర్ కిషోర్ ఝా వెల్లడించారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఉత్తర్ ప్రదేశ్,మహారాష్ట్ర రాష్ట్రాలకు చెందిన ఏడుగురు ముఠా సభ్యుల్లో ప్రధాన నిందితుడు అయిన మహమ్మద్ నవాబ్ హాసన్ వ్యాపారం పేరిట హైదరబాద్ లో మకాం ఏర్పాటు చేసుకుని గ్రామాలలో దొంగతనాలకు అనువుగా ఉండే బ్యాంకులను సాంకేతిక పద్ధతి ద్వారా,అక్కడ ఉండే భద్రత ఏర్పాట్లను సైతం పరిశీలన కోసం రెక్కీ నిర్వహించినట్లు తెలిపారు.అనంతరం పక్క రాష్ట్రాలకు చెందిన వారిని హైదరాబాద్ కి రప్పించి రాయపర్తి బ్యాంకును అనువుగా ఎంచుకుని దొంగతనానికి సిద్ధపడ్డారు.నిందితుల్లో ఒకరైన హిమాన్షు డ్రైవింగ్ చేస్తూ కారులో రాయపర్తి గ్రామ శివారుకు చేరుకుని అక్కడి నుంచి పంట పొలాల ద్వారా బ్యాంకు కు చేరుకుని,దక్షిణ భాగంలో ఉన్న కిటికీ నీ తొలగించి,మొదటగా సెక్యూరిటీ అలరాలను,సీసీ కెమెరాల వైర్లను కట్ చేసి వారి వెంట తెచ్చుకున్న గ్యాస్ కట్టర్ల ద్వారా స్ట్రాంగ్ రూం లను,లాకర్లను పగలగొట్టి అందులో నిల్వ ఉన్న సుమారు 13కోట్ల 61 లక్షల విలువైన బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లారు. చోరీ ఘటన తెల్సుకున్న పోలీసులు ముగ్గురు ఎసిపి లతో కూడిన డీసీపీ రాజమహేంద్ర నాయక్ ఆధ్వర్యంలో బృందాలను ఏర్పాటు చేసి నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.నిందితుల కదలికను పసిగట్టి ఏడుగురు నిందితుల్లో ముగ్గురి నీ పట్టుకున్నారు.పట్టుబడిన వారిలో ఉత్తర్ ప్రదేశ్ కి చెందిన అర్షాద్, షాకీర్ ఖాన్, హిమాన్షులు ఉన్నారు.వీరి వద్ద నుండి కోటి ఎనభై లక్షల నాలుగువేల విలువ గల 2కిలోల 520గ్రాముల బంగారు ఆభరణాలను మరియు ఒక కారు,పదివేల నగదును స్వాధీనం చేసుకున్నారు.పరారీలో ప్రధాన నిందితుడు అయిన మహమ్మద్ నవాబ్ హాసన్,అక్షయ్ గజనాన్,భాస్కర్ గోర్,సాజీద్ ఖాన్ ఉన్నారు.- పట్టుకున్న వారిని అభినందించిన సీపీ అంబర్ కిషోర్ ఝాపక్క రాష్ట్రాలకు చెందిన దొంగలను స్వల్ప వ్యవధిలో పట్టుకోవడానికి పనిచేసిన డీసీపీ రాజమహేంద్ర నాయక్,ఎసిపి లు నర్సయ్య,భోజ రాజు,కిరణ్ కుమార్,ఆత్మకూరు,రఘునాథ పల్లి,సీసీఎస్,వర్ధన్నపేట,పాలకుర్తి, నర్మెట,టాస్కోర్స్,పోలీసు కంట్రోల్ రూం కు చెందిన ఇన్స్పెక్టర్లు అయిన సంతోష్,శ్రీనివాస్ రెడ్డి,బాలాజీ వర ప్రసాద్,శివ కుమార్,రఘుపతి రెడ్డి,శ్రీనివాస్ రావు,మహేందర్ రెడ్డి,అబ్బయ్య,పవన్ కుమార్,విశ్వేశ్వర్, ఏ ఏ ఓ సల్మాన్ పాషా తో పాటు ఇతర సిబ్బందిని పోలీసు కమిషనర్ అభినందించారు.

# సీఎం కప్ ను విజయవంతం చేయాలి.!

## రిజిస్ట్రేషన్ వేగవంతం చేయాలి
## నేడు, రేపు గ్రామస్థాయి పోటీలు
## ఎంపీడీవో విజయ్ కుమార్



హనుమకొండ, డిసెంబర్ 06(వుదయం జిల్లా ప్రతినిధి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక నిర్వహిస్తున్న సీఎం కప్ ను విజయవంతం చేయాలని ఎలుకతుర్తి ఎంపీడీవో, సీఎం కప్ మండల ఇంచార్జ్ ఎన్. విజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఈ పోటీలను మూడు దశలుగా నిర్వహిస్తున్నారని తెలిపారు. మొదటి దశలో గ్రామస్థాయిలో ఆరు గేమ్ లు అనగా వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో, అథ్లెటిక్స్, ఫుట్ బాల్, యోగా క్రీడాంశంలో పోటీలు కం సెలక్షన్స్ ఈనెల 7, 8 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే మండల స్థాయి పోటీలు 10, 11 వ తేదీలలో నిర్వహిస్తామని చెప్పారు. ఆ తర్వాత ఈనెల 16 నుంచి 21 తేదీ వరకు జిల్లా స్థాయి పోటీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. మొత్తం 36 క్రీడాంశంలో జిల్లాస్థాయిలో పోటీలు కం సెలక్షన్ నిర్వహించి రాష్ట్రస్థాయి జట్లను ఎంపిక చేస్తామని వివరించారు. ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారుల వివరాలు సీఎం కప్ వెబ్ సైట్లో నమోదు చేసుకోవాలని తెలిపారు. క్రీడాకారుల ఈ పోటీలను విజయవంతం చేసేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామ, మండల స్థాయి కమిటీలు వేశామని చెప్పారు. నేటి నుంచి జరిగే గ్రామస్థాయి పోటీల్లో ప్రతి ఒక్కరు పాల్గొని తమ ప్రతిభ చాటాలని చెప్పారు. ఇందులో ప్రతిభ చూపిన క్రీడాకారులను మండల స్థాయికి ఎంపిక చేస్తామని వివరించారు. ఈనెల 10, 11 తేదీల్లో ఎల్కతుర్తి లోని కార్మెల్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి పోటీలు నిర్వహిస్తామని చెప్పారు. అనంతరం ఎలకర్తి ఎంఈఓ సిహెచ్. సత్యనారాయణ మాట్లాడుతూ మాట్లాడుతూ గ్రామస్థాయిలో ఔత్సాయిక క్రీడాకాలను వెలుగులో తీసుకోవచ్చేందుకు శని, ఆదివారంలో గ్రామస్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రామస్థాయిలో విలేజ్ పంచాయతీ సెక్రెటరీ, పాఠశాల హెచ్ఎం సంయుక్త ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించేందుకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పోటీలు పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం నేటి నుంచి ఎలకతుర్తిలోని కార్మెల్ పాఠశాలలో జరిగే గ్రామస్థాయి పోటీల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ అబ్జర్వర్ పెరుమాండ్ల వెంకట్, పంచాయతీ సెక్రెటరీ శ్రీను, పీఈటీ లు రాముడు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# 400 మంది డ్రోన్ పైలెట్ లకు శిక్షణ.!

- కస్తూర్ డ్రోన్స్ సహకారంతో మారుత్ డ్రోన్స్ అకాడమీ.
- వరంగల్ లో మహిళా నేతృత్వంలోని ఆర్పిటిఓను పరిచయం.



హనుమకొండ, డిసెంబర్ 06(వుదయం జిల్లా ప్రతినిధి) : వరంగల్, తెలంగాణ 6 డిసెంబర్ 2024 తెలంగాణలోని వరంగల్ జిల్లాలో మొట్టమొదటి రిమూట్ పైలట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ (ఆర్పిటీఓ)ని కస్తూరీ డ్రోన్స్ సహకారంతో మారుతి డ్రోన్స్ అకాడమీ ప్రారంభించినట్లు ప్రకటించింది. ధర్మారంలోని ఒక మహిళా శిక్షకురాలిచే నడపబడుతున్న శిక్షణా అకాడమీ, ఔత్సాహిక డ్రోన్ పైలట్లకు అత్యున్నత స్థాయి విద్యను అందించడానికి మరియు డిజిసిఏ సర్టిఫైడ్ డ్రోన్ పైలట్లుగా మారేందుకు ప్రయోగాత్మకంగా శిక్షణ అందించేందుకు రూపొందించబడింది. 2000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఈ శిక్షణా శిబిరంలో ఆధునిక తరగతి గదులు, అదునాతన అనుకరణ యంత్రాలు, పూర్తిగా పనిచేసి డ్రోన్ ల్యాబ్ మరియు కార్యాలయ స్థలం ఉన్నాయి. అర్పిటిఓ మూడు నిర్దిష్టమయిన ఫ్లై జోన్ లనుకూడా కలిగి ఉంది. ఇక్కడ విద్యార్థులు వాస్తవ-ప్రపంచ పెట్టింగ్లలో ఆచరణాత్మక శిక్షణను పొందవచ్చు. ఈ జోన్ లు విద్యార్థులకు వివిధ పరిస్థితులలో డ్రోన్లు ను ఆపరేట్ చేయడంలో విలువైన అనుభవాన్ని అందించడానికి మరియు వారు ఆకాశములో డ్రోన్లు ఎగురవేయడానికి బాగా సిద్ధమయ్యారని నిర్ధారించుకోవడానికి ప్రత్యేకంగా రూపొందించబడ్డాయి.ప్రారంభం సందర్భంగా మారుత్ డ్రోన్స్ అకాడమీ యొక్క సిఇఓ సాయి కుమార్ చింతల హనుమకొండ ప్రెస్ క్లబ్ లో మాట్లాడుతూ.. డిజీసీఏ నిబంధనలకు పూర్తి అనుగుణంగా ఉండేలా, డ్రోన్లను సురక్షితంగా మరియు సమర్ధంగా ఆపరేట్ చేయడానికి అవసరమైన నైపుణ్యాలను వరంగల్ మరియు సమీప ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులకు అందించడానికి అకాడమీ యొక్క కార్యక్రమాలు రూపొందించబడ్డాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో, ముఖ్యంగా వ్యవసాయ ప్రాంతాల్లోని ప్రజలకు నైపుణ్య కేంద్రాలను మరింత అందుబాటులోకి తీసుకురావడానికి మారుత్ డ్రోన్స్ అకాడమీ తీసుకున్న చొరవలో భాగంగా, వరంగల్ వంటి టైర్ 2 మరియు 3 నగరాల్లో సాంకేతిక శిక్షణను అందించడం యొక్క ప్రాముఖ్యతను మేము గుర్తించామని అన్నారు. దీనివల్ల వ్యక్తులు హైదరాబాద్ కు వెళ్లాల్సిన అవసరం లేకుండానే కొత్త నైపుణ్యాలను పొందగలుగుతారు. వారిని నగరానికి తీసుకురాకుండా, సాంకేతికతను నేరుగా వారి ఇంటి వద్దకే తీసుకురావాలని నిర్ణయించుకున్నాము. వ్యవసాయం, లాజిస్టిక్స్, వల్మ్ మేకింగ్ మరియు విఘా వంటి రంగాలలో పెరుగుతున్న డ్రోన్స్ ల వినియోగంతో, ఉపాధి అవకాశాల కోసం డిమాండ్ పెరుగుతున్న టైర్ 2 మరియు 3 నగరాల్లో వ్యవస్థాపకతను పెంపొందించడానికి మారుత్ డ్రోన్ ఆకాడమీ అంకితం చేయబడింది. పెరుగుతున్న యువత జనాభాతో వరంగల్ వంటి నగరాలు, నైపుణ్యం అభివృద్ధికి మరియు తరువాతి తరం వ్యవసాయ-వ్యవస్థాపకులను పెంపొందించడానికి గణనీయమైన సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని అన్నారు.కస్తూరి డ్రోన్స్ యొక్క వ్యవస్థాపకులు. డైరెక్టర్లు అయినటువంటి శిరీషా కాట్రగడ్డ మరియు ప్రవీణ్ కుమార్. మాట్లాడుతూ, డ్రోన్ సాంకేతికత యొక్క శక్తిని ఉపయోగించుకోవడానికి అవసరమైన జ్ఞానం మరియు నైపుణ్యాలతో విద్యార్ధులను, మహిళలను,రైతులను మరియు పరిశ్రమలను శక్తివంతం చేయడం అనేది అకాడమీలో మా లక్ష్యం ఆన్ అన్నారు. మారుతీ మా భాగస్వామ్యం ద్వారా, డ్రోన్ ఔత్సాహికులు మరియు నిపుణుల కోసం విలువైన కంటెంట్ మరియు వనరులను అందించడం ద్వారా మా నైపుణ్యం మరియు అంతర్దృష్టులను విస్తృతి ప్రేక్షకులతో ఎందుకోవాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు.

# కార్పొరేటర్ కాసాని శిరీష కు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ...



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 6,(వుదయం ప్రతినిధి ),కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 21 డివిజన్ కార్పొరేటర్ కాసాని శిరీష వీరేష్ ముదిరాజ్ జన్మదిన సందర్భంగా డివిజన్ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కార్పొరేటర్ ను వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ నగర్ నివాసి దళిత సంఘం నాయకురాలు బొల్ల మల్ల గీత కార్పొరేటర్ శిరీష ను శాలువాతో ఘనంగా సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ బొల్ల మల్ల నర్సింగ్ రావు, రూప, శివాని ముదిరాజ్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్




బెల్లంపల్లి, డిసెంబరు06 (వుదయం ప్రతినిధి) బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి గోలేటి జీఎం కార్యాలయంలో ఆయన విగ్రాహనికి పులామాల వేసి నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా ఎజీఎం భీం రావు జడే, సింగరేణి ఎస్సి ఎస్టీ ఉద్యోగుల సంఘం ఏరియా కన్వీనర్ సీహెచ్ అనిల్ కుమార్ మాట్లాడుతూ దేశానికి వారందించిన సేవలను, అనితర సాధ్యమైన కృషిని స్మరించుకున్నారు. దేశ స్వాతంత్ర్య అనంతరకాలంలో ప్రపంచానికే ఆదర్శవంతమైన స్వయంపాలన కోసం రాజ్యాంగాన్ని అందించారని తెలిపారు. ఆర్థిక సామాజిక రాజకీయ సాంస్కృతిక తదితర రంగాల్లో అణగారిన వర్గాలకు సమాన వాటా సమన్యాయం దక్కేలా రాజ్యాంగాన్ని పొందుపరచడం లో బాబాసాహెబ్ కనబరిచిన దార్శనికత మహోన్నతమైన దని కొనియాడారు. కో కన్వీనర్ బొజ్జపల్లి రావేందర్. జాయింట్ సెక్రెటరీ ఓరం కిరణ్.రాజబాబు, అడ్వజర్ కళ్లేపల్లి శంకర్. తులసిరామ్. శంకర్ మోహన్. జాడి శంకర్. రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు..

# ధరూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం



(గద్వాల డిసెంబర్ 6 వుదయం ప్రతినిధి) కమిషనర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల ధరూర్ నందు విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ మరియు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి తల్లిదండ్రులకు కొన్ని సూచనలు తెలియజేశారు విద్యార్థులు చదివితే వాళ్ళ భవిష్యత్తు ఎలా ఉంటుంది క్రమశిక్షణ విద్య వివేకం కలిగి ఉన్న విద్యార్థి ఎప్పుడైనా సరే భవిష్యత్తులో మంచి ఉన్నత స్థానాలు పొందుతారని విద్యార్థుల తల్లిదండ్రులు క్రమంగా కళాశాలకు వస్తూ వారు చదివే విధానము హాజరు విధానము తెలుసుకుంటే విద్యార్థులు కూడా క్రమశిక్షణతో మెలిగి చదవడానికి మెలుగుతారు ఈ సమావేశాన్ని తల్లిదండ్రులు స్వాగతించారు ఇలాగే ప్రతి నెల కోసారి మీరు మీటింగ్ పెడితే మా పిల్లల యొక్క సామర్థ్యాలు మేము తెలుసుకుంటాము అని మేము కోరుకుంటున్నామని తల్లిదండ్రులు తరపున తెలియజేశారు ఈ సమావేశానికి టీచింగ్ మరియునాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు

# అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చెయ్యండి.

**బి ఆర్ఎస్ పార్టీ వికలాంగుల విభాగం గద్వాల్ జిల్లా అధ్యక్షుడు ఎండి ఆరిఫ్.**

( గద్వాల డిసెంబర్ 06. వుదయం ప్రతినిధి) కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి చేసుకున్న ఇంతవరకు వికలాంగుల హామీలు నెరవేర్చలేదని అన్నారు. ఒక బి ఆర్ఎస్ పార్టీ వికలాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడు ఎండి.అరీఫ్ మాట్లాడుతూ డిసెంబర్ 9 నాడు 6000 ఆసరా పింఛన్లు, ఉచిత ప్రయాణం, 2016 చట్టం, ఇందిరమ్మ గృహాలు, ఇవన్నీ అమలు చేయకపోతే!! మేము ఆమరణ నిరాహార దీక్ష కు కూడా వెనకాడము అని అన్నారు. గతంలో బి ఆర్ఎస్ ప్రభుత్వం లాస్ట్ మూమెంట్లో కూడా వికలాంగులకు వెయ్యి పెంచి మొత్తం 4000 రూపాయలు ఇచ్చిన ఘనత బి ఆర్ఎస్ ప్రభుత్వం దిఅన్నారు.మరి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు చెప్పిన వాగ్దానాలు ఎందుకు అమలు చేయడం లేదు అన్నారు.? తెలంగాణ వికలాంగుల సమాజం మీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గమనిస్తుందిఅన్నారు.అలాగే వికలాంగులకు



ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో అమలు చేయకపోతే, స్థానిక ఎన్నికలు ఎంపీటీసీ, జడ్పీటిసి ఎన్నికలు ఉన్నాయని వికలాంగుల సమాజం గుర్తుచేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వానికి, అలాగే ఇవ్వని వాగ్దానాలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# సేవలతో కూడిన వ్యాపారం చేయడమే సహకార సంఘాల ధ్యేయం

## సింగిల్ విండో అధ్యక్షుడు పోతుల మధుసూదన్ రెడ్డి



(అలంపూర్ డిసెంబర్ 6 వుదయం ప్రతినిధి)వ్యవసాయ సహకార సంఘాల ద్వారానే రైతుల అభ్యున్నతి సాధ్యమని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యతనిస్తున్నాయని అయిజ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు పోతుల మధుసూదన్ రెడ్డి అన్నారు. సహకార సంఘాల పనితీరు–ఇండస్ట్రిలైజేషన్ పై మల్దకల్ మండల కేంద్ర%శీ% జడ్పిహెచ్ఎస్ పాఠశాలకు చెందిన 40 మంది విద్యార్థుల బృందం శుక్రవారం అయిజ సింగిల్ విండో(పి ఏ సి ఎస్ ను సందర్శించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూపి ఏ సి ఎస్. అయిజ ఆధ్వర్యంలో సూపర్ మార్కెట్, ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్ దుకాణాల నిర్వాహణ, రైతులకు స్వల్ప ,దీర్ఘకాలిక రుణాలు ఇవ్వడం తదితర అంశాలపై చైర్మన్ పోతుల మధుసూదన్ రెడ్డి విద్యార్థులకు వివరించారు. సాధారణంగా వ్యాపార సంస్థలు ఎమ్మార్పీ రేట్లకే నిత్యవసర వస్తువులను విక్రయిస్తారు. కానీ మా సొసైటీ సూపర్ మార్కెట్ ద్వారా నాణ్యమైన సరుకులను బహిరంగ మార్కెట్ కంటే తక్కువ ధరకే సరుకులను వినియోగదారులకు అందించటం, బార్ కోడ్ పద్ధతి ద్వారా బిల్లింగ్ చేయడం, రిసిప్టులు అందజేయడం లాంటి టెక్నాలజీని వినియోగించుకోవడం జరుగుతుందన్నారు. రైతులకు గొర్రెలు, బర్రెలు, ల్యాండ్ డెవలప్మెంట్, గృహ నిర్మాణ, బంగారం తాకట్టుపై రుణాలు ఎడ్యుకేషన్ లోన్ తదితర అన్ని రకాల అప్పులను సొసైటీ నుంచి పొందే అవకాశాన్ని కల్పిస్తున్నాయన్నారు. ఎలాంటి ప్రచార ఆర్భాటాలు లేకుండా రైతుల నుంచి రైతులకు వినియోదాల మౌఖిక ప్రచారం వల్లనే వ్యాపారం సాగుతుందన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోనే సూపర్ మార్కెట్ ఏర్పాటు, ఎక్కువ ఫర్టిలైజర్, పురుగు మందుల దుకాణాలను నిర్వహించి రైతులకు దగ్గరవుతూ లాభాలను ఆర్జిస్తుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేష్, ఇన్స్ట్రక్టర్ శిరీష, కవిత, కార్యదర్శి మల్లేష్, సొసైటీ సిబ్బంది జీవన్,రాజు శిరీష, దీప్తి, శారద తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



(అలంపూర్ డిసెంబర్ 6 వుదయం ప్రతినిధి)అయిజ: జోగులాంబ గద్వాల జిల్లా ఆలంపూర్ నియోజకవర్గం అయిజ పట్టణ కేంద్రంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు మాట్లాడుతూ పూజ్యమైన బాబా సాహెబ్ అంబేద్కర్ జీతన జీవితాన్ని అణగారిన వర్గాల సంక్షేమానికి అంకితం చేశారన్నారు. రాజ్యాంగ నిర్మాతగానే కాకుండా సామాజిక సామరస్యానికి కృషి వ్యక్తి అని కొనియాడారు. దళిత కుటుంబం నుంచి వచ్చి.. అణగారిన వర్గాల ప్రయోజనాలకు మద్దతు ఇవ్వడంతో భారత రాజకీయాల్లో అత్యంత ముఖ్యమైన వ్యక్తులలో ఒకరిగా అంబేద్కర్ నిలిచారు అంటూ చెప్పుకొచ్చారు. బాబాసాహెబ్ అంబేద్కర్ గొప్ప ఆర్థికవేత్త న్యాయనిపుణుడు,రాజకీయవేత్త అలాగే,సంఘ సంస్కర్త కూడా. ఆయన జీవితాంతం దళిత జాతి సంక్షేమం,స్వేచ్ఛ కోసం కృషి చేశారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలో నిర్మించిన టాయిలెట్స్ ను పరిశీలించిన ధరూర్ మండల విద్యాధికారి రవీంద్రబాబు.



(గద్వాల డిసెంబర్ 6 వుదయం ప్రతినిధి)లిధరూర్ మండల పరిధిలోని పెద్దపాడు ప్రాథమిక పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ నిర్వహణలో నిర్మించిన టాయిలెట్స్ ను పరిశీలించిన ధరూర్ మండల విద్యాధికారి రవీంద్రబాబు. ఈ సందర్భంగామండల విద్యాధికారి రవీంద్రబాబు. మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో టాయిలెట్లు పరిశుభ్రంగా ఉండాలని ఎటువంటి అపరిశుభ్రంగా ఉండరాదని పారిశుద్ధ్య కార్మికులతో కూడా ఎల్లవేళలా వాటిని పరిశుభ్రం చేయించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు.

# పెండింగ్లో ఉన్నస్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి.టి ఎన్ ఎస్ ఎఫ్



(గద్వాల డిసెంబర్ 6 వుదయం ప్రతినిధి)ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్లో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ముఖ్య కార్యకర్తల సమావేశంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, పర్లపల్లి రవీందర్, రాష్ట్ర అధికార ప్రతినిధి ఉప్పేరు సుభాన్ మాట్లాడుతూస్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ రాక విద్యార్థులు తమ చదువులు పూర్తయిన సర్టిఫికెట్లు ప్రైవేట్ కళాశాల యజమాన్యం విద్యార్థులకు ఇవ్వకపోవడంతో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేద విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం అవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్లో ఉన్న ఫీజు బకాయిల 8500 కోట్ల రూపాయలను సకాలంలో చెల్లించకపోవడం వలన విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులకు గురికావడం జరుగుతుందని, పెండింగ్ ఫీజు బకాయిలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే ఫీజు బకాయిలను విడుదల చేయాలని అన్నారు. తక్షణమే స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు అన్నారు.

ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బాలు, రాష్ట్ర నాయకులు నాయకులు శివ,చందావత్ రమేష్ ,శివానంద గణేష్ జయచంద్ర,చీమ మహేష్,సురేష్ గుప్తాలతో పాటు అన్ని జిల్లాల టిఎన్ఎస్ఎఫ్ నాయకులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి

### పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాస్టర్ మధుకుమార్



(అలంపూర్ డిసెంబర్ 6 వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణం లోని అయిజ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాస్టర్ మధుకుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి హనుమన్న, పట్టణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సులోచనమ్మ, పట్టణ ప్రధాన కార్యదర్శి నజీర్ అహ్మద్, మున్నాభాయ్, గడిగ పరమేష్, సి.రవి, సి.నాగరాజు, మనోహర్,పరుశరామ్, షఫీ, కోడి గౌస్,టి.నర్సింహులు, చాంద్ బాషా,కె.మధు, జయన్న,వీరేష్,రాజారత్నం, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

# కస్తూరిబ విద్యార్థుల సమస్యలు తెలుసుకోవడానికి పోతే నిర్బంధించడం దుర్మార్గం

## జిల్లా గురుకుల బాట ఇంచార్జి కురువ పల్లయ్య ను ముందస్తు అరెస్టు




(అలంపూర్ డిసెంబర్ 6 వుదయం ప్రతినిధి ) అయిజ: గురుకుల బాట ప్రోగ్రాంలో భాగంగా శుక్రవారం అలంపూర్ నియోజకవర్గ అయిజ మున్సిపాలిటీలోని కస్తూరిబ గాంధీ బాలికల విద్యాలయంలోని విద్యార్థుల సమస్యల గురించి శాంతియుతంగా తెలుసుకోవడానికి జిల్లా బీఆర్ఎస్వి. కురువ పల్లయ్య విజిట్ కి వెళ్ళిన సందర్భంగా పోలీసులు ముందస్తుగా గేటు దగ్గర ఉండి లోపలికి పోకుండా అడ్డుకొని అయిజ పోలీస్ స్టేషన్ కు బీఆర్ఎస్వి నాయకులను తరలించారు. ఈ సందర్భంగా జిల్లా గురుకుల బాట ఇన్చార్జి కురువ పల్లయ్య మాట్లాడుతూవిద్యార్థులకు సరైన భోజనం పెట్టలేని ప్రభుత్వం ఎందుకు,ప్రజా పాలన నాయకులు, అధికారులు తనిఖీ చేయరు మమ్మల్ని చూడనివ్వరు,నాడు ఉద్యమంలో విద్యార్థులను చంపారు,నేడు కల్తీ ఆహారంతో విద్యార్థులను చంపుతున్నారు. విద్యార్థుల ఉసురు పోసుకొనిదే కాంగ్రెస్ కు నిద్ర పట్టదని అన్నారు. ఇప్పటివరకు చనిపోయిన 48 మంది విద్యార్థుల మరణాలు ప్రభుత్వ హత్యలే,ఈ దుర్మార్గం రేవంత్ రెడ్డి ప్రభుత్వందే అని అన్నారు. విద్యార్థుల సమస్యలను తెలుసుకోవడానికి సామరస్యంగా వెళితే గేట్లకు తాళం వేయడం ఇది ప్రజాస్వామ్యం కాదు,ఇది రాజ్యాంగ విరుద్ధం మే అని విమర్శించారు. ఈ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలన లో విద్యార్థులు వసతులు లేక నలిగిపోతున్నారు అని అన్నారు. ఇవ్వాళ గురుకుల పాఠశాల లో ఉన్న సమస్యలను తెలుసుకోవడానికి పోతే రేవంత్ రెడ్డి కి ఎందుకు అంత భయం అని అన్నారు. అదేవిధంగా మండలంలోని ఉప్పల గ్రామంలో జడ్.పి.హెచ్.ఎస్ ఉప్పల స్కూల్లోని మధ్యాహ్న భోజనంను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి ఐజ మండల అధ్యక్షుడు మత్తాలి, టౌన్ మాజీ అధ్యక్షుడు వీరేష్, మాధవ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# 2లక్ష 50 వేలు రూపాయల ఎల్ ఓ సి. లెటర్ ను అందజేసిన: ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి



గద్వాల డిసెంబర్ 6 వుదయం ప్రతినిధి)గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల పరిధిలోని నీలహళ్లి గ్రామనికి చెందిన స్వామి తండ్రి ఈరన్న కు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన2లక్ష 50వేలు రూపాయలు ఎల్ ఓ సి. లెటర్ ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, రమేష్ నాయుడు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురవ హనుమంతు, మాజీ ఎంపీపీ విజయ్, నాయకులు ఉరుకుందు, వెంకటన్న, హనుమంతు, మధు నాయకి, ప్రభాకర్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన నాగిరెడ్డిని అభినందించిన మాజీ టీజిఐడిసి చైర్మన్ తన్వీర్...



సంగారెడ్డి జిల్లా డిసెంబర్06(వుదయం ప్రతినిధి): యూత్ కాంగ్రెస్ ఎన్నికలో జహీరాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గా నాగిరెడ్డి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా మహమ్మద్ వసీం, సంగారెడ్డి జిల్లా మొదటి ప్రధాన కార్యదర్శిగా గోవర్ధన్ రెడ్డి లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు జహీరాబాద్ పట్టణంలోని మాజీ టి జి ఐ డి సి చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ ని శుక్రవారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. వారిని మహమ్మద్ తన్వీర్ శాలువా పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# బాబా అంబేద్కర్ కి ఘన నివాళులు



జగిత్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 6( వుదయం ): కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ గారి విగ్రహానికి పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి వర్ధంతి పురస్కరించుకొని నివాళులు అర్పిస్తూ వాస్తవంగా భారతదేశం ప్రపంచ దేశాలలో గుర్తింపు పొంది కీర్తి ప్రతిష్టలు నిర్వహింప చేయబడుతున్నాం అంటే భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గారి మార్గదర్శం భారతదేశం మన దాయ దేశాలతో పోల్చి చూస్తే ఈనాటికి కూడా ఒక ప్రజాస్వామ్యుత దేశంగా రాజ్యాంగం కల్పించిన హక్కులతో ఈ దేశం పుర అభివృద్ధి సాధిస్తూ ముందుకు వెళ్ల కలుగుతుందితెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కల సహకారం కలిగింది అంటే అంబేద్కర్ గారి చొరవ ఆనాడు అంబేద్కర్ గారు దూర దృష్టితోని రాజ్యాంగంలో ఆర్టికల్ 4 అనుగుణంగా నూతన రాష్ట్రాల ఏర్పాటులో రాష్ట్రాలకు ప్రమేయం లేకుండా కేవలం కేంద్ర ప్రభుత్వాల పరిధిలో నిర్ణయం తీసుకోబడే విధంగా నూతన రాష్ట్రాల ఏర్పాటు కానీ సరిహద్దు మార్పు గాని జాతీయస్థాయి కేంద్ర ప్రభుత్వం పరిధిలో చేర్చడం రాష్ట్ర ఏర్పాటు కల సహకారం కాగలిగింది తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్ద కాలం గడుస్తుంది మనం సాధించవలసిన ప్రగతి ఇంకా ఎంతో మిగిలి ఉంది .తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు విద్యార్థులు నిరుద్యోగ యువత పద్మ త్యాగాలు బలి దానాల తోని కేంద్ర ప్రభుత్వాన్ని స్పందింప చేయడం జరిగింది అటువంటి విద్యార్థులు నిరుద్యోగ యువత కల సహకారం కావాలి అంటే విద్యార్థులకు మెరుగైన విద్య విధానం అమలు చేయబడడం తో పాటుగా యువత అందరికీ కూడా ఉద్యోగ అవకాశాలు ప్రధానం అటువంటి ఉద్యోగ అవకాశాలు కల్పనలో భాగంగా రాష్ట్రంలో నూతనంగా ఏర్పడినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతున్నప్పటికీ ఇంకా కూడా చేయవలసినటువంటి నియామకాలు కానీ విద్య విధానం గాని నా సార్ అందరికి సమానం అయినటువంటి విద్య అవకాశాలు ఏర్పాటు కల్పింప చేయబడాలి ఉద్యోగ అవకాశం అనేది ఉపాధి అవకాశం ఉపాధి అవకాశం ప్రధానం సామాజిక నిర్మాణం మనకు ప్రధానమైన లక్ష్యం %శ్రీ%సామాజిక నిర్మాణం దిశగా లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రంలో చేయబడుతున్న జాతీయ రాజకీయ కుల గణన అనేది గమనిస్తున్నాం రాజకీయ కుల గణన అనేది కేవలం సర్వేలకే పరిమితం కాకుండా ఎవరి హక్కులు వారికి లభింపచేయబడే ముఖ్య సమాజంలో నిరుపేదలు దళితులు ప్రధానంగా తదుపరి ఎస్ టి లు బలహీన వర్గాలు వారందరికీ జనాభా ప్రాతిపదికన హక్కులు రాజకీయ అంశం ప్రదానం రాజకీయ అంశం ప్రధానంగా వారికి హక్కులు వారికి కల్పింప చేయడం తో పాటుగా వారికి కావలసిన విద్య ఉద్యోగాల కల్పనలో కూడా నిధుల వెచ్చింపు కూడా ప్రదానం ఏ తెలంగాణ రాష్ట్రం లో రాజకీయ కుల గణన చేపట్ట బడడం జరుగుతుందో దేశానికి ఆదర్శంగా నిలబడే విదంగా చేపట్టే అటువంటి జన గణన ఈ జన గణన లో కుల గణన కూడా చోటు చేసుకోవాలి కేవలం జనాభా లెక్కలకే పరిమితి కాకుండా జనాభా గణన లో కుల గణన కూడా చర్చ కలిగితే సమాజంలోని ఏ వర్గం ఏ మేరకు అభివృద్ధి జరగడం జరిగింది ఇంకా ఏ మేరకు ముందుకు పోవాల్సి ఉందొ ఆవశ్యకత ఉంది అనేది తెలియజేస్తుంది ఆ విధమైనటువంటి చర్యలు చేపడ్డ కలిగినప్పుడు మాత్రమే మనం అంబేద్కర్ గారికి నిజమైన నివాళులు అర్పించే వాళ్లం అవుతాం ఇది ఒక రాజకీయ అంశం కాకుండా సామాజిక బాధ్యతగా రాజకీయాలకు అతీతంగా అందరం కూడా అంబేద్కర్ గారిని ఆదర్శంగా తీసుకొని రాజకీయ అంశం కానీ సామాజిక అంశం కానీ రాజ్యాంగ విలువలను కాపాడ కలగాలి

# టిఎన్జీఓ భవన్ లో డా.బి.ఆర్. అంబేద్కర్ గారి వర్ధంతి నివాళులు



జగిత్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 6 ( వుదయం ) :భారత రాజ్యాంగ సృష్టి కర్త, భారతరత్న, బాబా సాహెబ్ డా.బి.ఆర్. అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా జగిత్యాల జిల్లా టిఎన్జీఓల సంఘ భవనం లో జిల్లా అద్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి, పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ మరియు నాయకులు అంబేద్కర్ గారి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. జిల్లా అధ్యక్షులు నాగేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ విద్యావంతులు, జాతీయ న్యాయవాది, రాజకీయ వేత్త, భారత రాజ్యాంగ నిర్మాత అయినటువంటి డా. బిఆర్. అంబేద్కర్ గారి జీవితం మనందరికీ మార్గదర్శకమని, ఆయన యొక్క ఆశయాలను మనందరం కొనసాగించాలని, ఆయన చూపిన బాటలో మనమందరం నడవాలని, ఆయన సేవలు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్జిఒ నాయకులు మహమూద్, సాహెద్ బాబు, రవిచంద్ర,,రవిందర్, రాజశేఖర్, రాములు, విశ్వనాథం, రాజేశం, సుగుణాకర్,మధుకర్, శ్రీనివాస్ స్వామి, హరిప్రసాద్, కుమారస్వామి, మమత, శైలజ, శ్రావణి, ఇంద్రజ, రాధ, శ్రీకాంత్, లక్ష్మినారాయణ, భేగ్, నజీమొద్దీన్, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చంద్రయ్య, వేణు, ముజాహిద్ ఖాన్, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రజాపాలన విజయోత్సవాలు






జగిత్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 6 (వుదయం):ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సారంగాపూర్ మండలంలోని రేచపల్లి గ్రామంలో గల కోలోకేటెడ్ అంగన్వాడి సెంటర్స్ లో గల ఫ్రీ స్కూల్ పిల్లలకు యూనిఫార్మ్ పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా పిల్లలకు డ్రాయింగ్ వేసుకోవడానికి రౌండ్ టేబుల్ మరియు రీడింగ్ టేబుల్ మరియు బుక్ రాక్స్ అంగన్వాడీ కేంద్రాలకు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో జమీర్ హుస్సేన్ గారు మరియు ఎంపీడీవో గంగాధర్ సిడిపిఓ వాణిశ్రీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, సూపర్వైజర్స్ శైలజ,లత ఏఎన్ఎం పద్మలత అంగన్వాడీ టీచర్స్ జమున,సుజాత, స్వప్న,శారద, స్వరూప, దేశ్పాల, జల, మహేష్, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు

# బీసీ హాస్టల్ విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు




సంగారెడ్డి జిల్లా డిసెంబర్06(వుదయం ప్రతినిధి): జహీరాబాద్ మండల లీగల్ సర్వీసెస్ కమిటీ వారి ఆధ్వర్యంలో స్థానిక బీసీ హాస్టల్ విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సును సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ సూరి కృష్ణ నిర్వహించి విద్యార్థులకు పలు చట్టాలపై అవగాహన కల్పించారు. న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి చదువుతోపాటు సాధారణ చట్టాలపై అవగాహన కలిగి ఉండడం ఎంతయినా అవసరమని అన్నారు. విద్యార్థులు నిత్యజీవితంలో చిన్న చిన్న సమస్యలు ఎదురుకాకుండా ఉండడానికి, ఒకవేళ సమస్యలువస్తే వాటిని అధిగమించడానికి చట్టాలు తొడ్పాడుతాయని సూచించారు. కార్యక్రమంలో పోక్సో చట్టం, సమాచార హక్కు చట్టం, మోటారు వాహనాల చట్టం, బాలకార్మిక నిర్మూలన చట్టం, బాల్య వివాహ నిరోధక చట్టం, జువైనైల్ జస్టిస్ యాక్ట్, ఉచిత న్యాయసేవా సహాయంపై విద్యార్థులకు తెలియజేసారు. విద్యార్థులందరూ చక్కగా చదువుకొని, ఉన్నత శిఖరాలను అధిరోహించి, చట్టాలను గౌరవిస్తూ, అవసరమైతే తోటివారికి తెలియజేప్పుతూ సమాజానికి ఆదర్శవంతంగా ఉండాలని సూచించారు. మీ చుట్టు బాల్య వివాహ బాధితులు, బాల కార్మికులు ఎక్కడైనా ఉన్నట్లు గుర్తిస్తే స్థానిక తహసీల్దార్ లేదా స్థానిక పోలీస్ అధికారికి లేదా మండల లీగల్ సర్వీసెస్ కార్యాలయంలో గాని లేదా 1098 కి ఫోన్ ద్వారా తెలుపవచ్చని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేసారు. ఏ సమాచారం గురించి తెలుసుకోవాలనుకున్న మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయంను సంప్రదించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ గోపాల్, ప్యానెల్ అడ్వకేట్ రుద్రయ్య స్వామి, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్లు, హాస్టల్ ఇంచార్జి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామంపై అవగాహనా కల్పించిన కొండా లక్ష్మణ్ ఉద్యాన కళాశాల విద్యార్థులు





సంగారెడ్డి జిల్లా డిసెంబర్06(వుదయం ప్రతినిధి): జహీరాబాద్ మండలం రంజోల్ గ్రామంలో హైదారాబాద్ లోని కొండా లక్ష్మణ్ ఉద్యాన కళాశాల విద్యార్థులు పి ఆర్ ఎ భాగస్వామ్య గ్రామీణ అనుభవ కార్యక్రమం నిర్వహించి గ్రామం చిత్ర పటం వివిధ రంగులను ఉపయోగించి గ్రామం లో గల ప్రభుత్వ భవనాలు, మందిరాలు, మజీద్, చర్చ్, బ్యాంక్, పోస్ట్ ఆఫీస్, రైతు వేదిక, పాఠశాల, పాలిటెక్నిక్, నేల రకాలు అక్కడ సాగు చేసే పంటలు వాటి శాతం గ్రామ చరిత్ర ఏ సంవత్సరం లో ఎలాంటి వసతులు కల్పించారో తెలుసుకొన్నారు. ఇక్కడ గత నెల రోజులనుండి రైతులనుండి చాలా విషయాలు నేర్చుకున్నామని వారు మాకు మంచిగా సహకరిస్తున్నారని తెలియ చేశారు. ఈ పి ఆర్ ఎ నిర్వహణ కొరకు స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి ప్రదీప్ కుమార్ తోడ్పాటు అందించి మాకు ఎంతగానో విస్తరణ పనులు నేర్పించారని కొనియాడారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు మోనికా, సరిత, విద్యా, షణ్ముఖి, సుష్మిత, ఫ్లోర జయంతి, శ్రీలత, హాసిని, అనగ అమూల్య, రైతులు నరసింహారెడ్డి, ఎల్లారెడ్డి, శివరాజ్, శ్రీనివాసరెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, బాబు, పెంటారెడ్డి, అమీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ ఆలయం నుండి గాంధీ చౌక్ వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

**- ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్**



ముధోల్: 06డిసెంబర్(వుదయం ప్రతినిధి) గ్రామాల అభివృద్ధికి తన వం తుగా కృ షి చేస్తానని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. శు క్రవారం మండల కేంద్రమైన ముధోల్ లోని హనుమాన్ ఆలయం నుండి గాంధీ చౌక్ వరకు సీసీ రోడ్డు,సాయి మాధవ్ నగర్ కా లనీల్లో సీసీ రోడ్డు, డ్రైనేజీ ల నిర్మాణానికి ఎన్ఆర్ఈజీఎస్ మంజూరైన 80 లక్షల నిధుల తో భూమి పూజను చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మా ట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తానని అన్నారు. గ్రా మాల్లో సిసి రోడ్డు, తాగునీటి, సాగునీరు,

రహదారుల నిర్మా ణం,తదితర మౌలికల వసతు ల కల్పనకు కృషి చేస్తానని పే ర్కొన్నారు. నియోజకవర్గం అ భివృద్ధి ధ్యేయంగా పనిచేస్తాన న్నారు. ఈ కా ర్యక్ర మంలో బీజేపీ మండల అధ్యక్షులు కోరిపోతన్న,పిఏసీఎస్ డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్, మాజీ జె డ్పిటిసి ల క్ష్మీ నర్సాగౌడ్, మాజీ ఎంపీటీసీ దేవోజి భూమేష్, నా యకులు తాటివార్ రమేష్, ధర్మపురి శ్రీనివాస్,సప్పటోళ్ల పోత న్న,బతినొల్ల సాయి, మో హన్ యాద వ్,గడ్డం అనిల్ తో పాటు తదితరులున్నారు.

# అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం




ముధోల్:06డిసెంబర్(వుదయం ప్రతినిధి) ముధోల్ మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన కళాశాలలో అతిథి అధ్యాపకుల కోసం అర్హులైన మహిళ అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ గుడి పద్మ పేర్కొన్నారు. జూనియర్ లెక్చరర్, భౌతిక శాస్త్రం (01), గణిత శాస్త్రం (01)పోస్టుల కోసం మహిళా అభ్యర్థులు సంబంధిత పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో 60% ఉత్తీర్ణత,బి.ఎడ్, టెట్ అర్హత కలిగి ఉండాలని పేర్కొన్నారు. డిసెంబర్ 7 నుండి 9 తేదీ వరకు టీటీడబ్ల్యూఆర్ జిసి బాలికల కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. మెరిట్, డెమో,ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థుల ఎంపిక జరుగునని, ఇతర వివరాలకు కళాశాలలో సంప్రదించాలని కోరారు.

# రైతులకు గమనిక

ముధోల్, డిసెంబర్6 (వుదయం ప్రతినిధి)ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బిద్రెల్లి ఆధ్వర్యంలో సోయబిన్ కొనుగోలు వర్షం పడుతున్నందున అదేవిధంగా వాతావరణంలో మార్పు కారణంగా కాంటా (కొనుగోలు) బంద్ ఉన్నది. కావున రైతు సోదరులు బోరేగావ్ కు తదుపరి మేము తేది చెప్పేవరకు గోదాం కు బండ్లు తీసుకరావద్దని పిఏసీఎస్ చైర్మన్ వెంకటేష్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. తిరిగి కాంటా ప్రారంభించిన్నప్పుడు తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. కావున రైతు సోదరులు గమనించి సహకరించగలరని కోరారు.

## చిన్నారి సారి ఫంక్షన్ కి హాజరై ఆశీర్వదించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి.



చెన్నరావుపేట. డిసెంబర్06(వుదయం ప్రతినిధి): చేన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన బి ఆర్ ఎస్. పార్టీ మండల నాయకులు అడుప రమేష్ కూతురు అడుప అస్మిత శారీ ఫంక్షన్ కి హాజరై ఆశీర్వదించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల పార్టీ, గ్రామ పార్టీ ,క్లస్టర్ ఇన్చార్జి లు తదితరులు పాల్గొన్నారు

## ఆల్ ఇండియా దళిత యాక్షన్ కమిటీ నేషనల్ జనరల్ సెక్రటరీ శ్రీ మద్దిశెట్టి స్వామీజీ



చెన్నరావుపేట. డిసెంబర్06(వుదయం ప్రతినిధి): ఆదేశాల మేరకు రాష్ట్ర జనరల్ సెక్రెటరీ శ్రీ రాజులపాటి ఐలయ్య సూచన మేరకు లింగాపురం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలిండియా దళిత యాక్షన్ కమిటీ నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి లింగాపురం అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఓరుగంటి రమేష్ మరియు మాజీ ఎంపీటీసీ రామేశం డాక్టర్ బ్రహ్మంగారు డాక్టర్ రవీందర్ మాజీ అధ్యక్షులు నమిల్ల రాజు మరియు చిన్న రాజా గేమ్ సెక్రటరీ పరుశరాములు మరియు అఖిల్ మరియు భాష సమ్మక్క మిగతా గ్రామ ప్రజలు మరియు మహిళలు పాల్గొనడం జరిగింది




పెద్ద ఏడ్గిలో ఘనంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు..(వుదయంప్రతినిది) కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలం పెద్ద ఏడ్గి గ్రామం లో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా భారత రాజ్యంగ నిర్మాత భారతరత్న అంబేద్కర్ ఫోటో కు పూలమాలలు వేసి శ్రద్ధంజలిఘటించారు.మాజీ సర్పంచ్ అస్పత్ వార్ వినోద్ మాట్లాడుతూ రాజ్యాంగం నిర్మించిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి దక్కుతుందని ఆయన అన్నారు. , " ఎంత ఎక్కవ కాలం బతికమాన్నది కాదు.. ఎంత గొప్పగా జివించామన్నదే ముఖ్యం"అని కొనియాడారు ఈ కార్యక్రమం లో మాజీ ఉప సర్పంచ్ ఖండేరావ్ గ్రామ ప్రజలు నాగేష్ సాయిలు అశోక్ దత్తు నితిన్ మారుతీ విలాస్ తదితురులు పాలుగోన్నారు..

## పోయిన బంగారం పోస్ట్ ఆఫీస్ సిబ్బంది



చెన్నూరు డిసెంబర్ 06వు దయం : చెన్నూరు మండలంలోఈరబోయిన సమ్మయ్య తండ్రి పేరు మల్లయ్య దుగ్నెపల్లి గ్రామానికి చెందిన అతనుతన పని నిమిత్తం పోస్ట్ ఆఫీస్ చెన్నూర్ కి రాగ.. అతను తన వద్ద వున్న తులం బంగారం పోగొట్టుకోవడం జరిగింది.. మళ్ళీ గంట తర్వాత బంగారం పోయిన విషయాన్ని గమనించి పోస్ట్ ఆఫీస్ కి వచ్చి బంగారం పోయిన విషయం తెలుపగానే తన యొక్క తులం బంగారం పోస్ట్ ఆఫీస్ సిబ్బంది అందచేయడం జరిగింది సదరు వ్యక్తి పోస్ట్ ఆఫీస్ వారికి కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి ఘన నివాళులు

## నియోజకవర్గ ఇన్చార్జ్ భోగ శ్రావణి



జగిత్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 6( వుదయం ):అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జగిత్యాల్ పట్టణంలో స్థానిక తాసిల్ చౌరస్తా వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ భోగ శ్రావణి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా భోగ శ్రావణి మాట్లాడుతూ

ప్రపంచమంతా ఆ మహనీయుని స్మరించుకోవడానికి గల గొప్ప కారణం ఆయన ప్రపంచ మేధావిగా విస్తరించడమే గాక ఆయన అనగారిన ప్రజల గుండె దివ్వెలు వెలిగించిన భానుడు భారతదేశంలో వచ్చిన రాజకీయ పరిణామాలన్నింటికీ ఆయన బలమైన ముద్ర ఉంది భారత రాజ్యాంగ రూపకల్పంలో లౌకిక సామ్యవాద ప్రజాస్వామ్య భావాలను బౌద్ధత తాత్విక దృక్పథంతో మేలవించారు అంబేద్కర్ పోరాటమంతా బహు జనుల రాజ్యాధికార దిశగానే సాగింది ఈరోజు వారి వర్ధంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు, మాజీ పట్టణ అధ్యక్షులు వీరబత్తిని అనిల్ కుమార్, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబారి కళావతి, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు దూరిశెట్టి మమత,పవన్ సింగ్, గదాసు రాజేందర్,వినీత్ గౌడ్, తరాల మహేష్, మంచే రాజేష్, దూలూరి వంశీ,రవితేజ, మామిడాల రాజగోపాల్, కుర్మా రమేష్, కవిత,విష్ణు,శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్పస్వామి సాముహిక అభిషేకాలు.

## 23 వ రోజుకు చేరుకున్న అన్నప్రసాద కార్యక్రమం.



నర్సంపేట డిసెంబర్06(వుదయం ప్రతినిధి): నర్సంపేట పట్టణంలోని శ్రీశ్రీశ్రీ ధర్మశాస్త అయ్యప్పస్వామి దేవాలయంలో అయ్యప్పస్వామికి ఆలయ ప్రధాన అర్చకులు దేవేశ్ మిశ్రా సాముహిక అభిషేకాలు నిర్వహించారు. శ్రీ ధర్మశాస్త అయ్యప్పస్వామి సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సింగిరికొండ మాధవ శంకర్ ఆధ్వర్యంలో ట్రస్ట్ కమిటీ అధ్యక్షుడు సైఫా సురేష్ అధ్యక్షతన నిర్వహిస్తున్న 24వ మండల పూజల మహోత్సవాలలో భాగంగా దేవాలయంలో అభిషేకం, పడిపూజ దాత వంగేటి పద్మావతి గోవర్ధన్ అయ్యప్పస్వామికి అష్టభిషేకాలు చేశారు. దాత గోవర్ధన్ గుప్తా సూచన మేరకు ఆలయ ట్రస్ట్ చైర్మన్ సింగిరికొండ మాధవ శంకర్ గుప్తా హాజరైన మాలదారులు, భక్తులు, మహిళలతో అభిషేకాలు చేయడానికి ప్రకటించడంతో సామూహిక అష్టాభిషేకాలు కన్నుల పండుగగా చేపట్టారు. ముందుగా ఆలయ ప్రధాన అర్చకులు దేవేశ్ మిశ్రా ఆలయ ట్రస్టు బాధ్యులు దాతలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల పూజల మహోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న మహా అన్నప్రసాద కార్యక్రమం శుక్రవారం నాటికి 23 వ రోజుకు చేరుకున్నది. కాగా అన్నప్రసాద దాతలుగా వంగేటి పద్మావతి గోవర్ధన్,మట్టపల్లి అమృతమ్మ జగ్గారావు,జంగాల పద్మ విశ్వనాధం, భూక్య రజిత రమేష్,బగ్గి అనూష రాజు, బానోతు అనూష రవి లు ఉన్నారు. అయ్యప్పస్వామికి అభిషేకాలు జరుగుతున్న నేపథ్యంలో బజన మండలి బాధ్యులు మంచోజు కళ్యాణరాముడు,సురేష్ ఆధ్వర్యంలో ఆలపించిన అయ్యప్పస్వామి భజనలు భక్తులను,మాలాదారులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా, ఆర్గనైజింగ్ సెక్రటరీలు, శ్రీరాముల శంకరయ్య, చకిలం కృష్ణమూర్తి, బండారుపల్లి చెంచారావు, పాలకుర్తి శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ వజినపెల్లి శ్రీనివాస్, ముఖ్య సలహాదారులు మాదారపు చంద్రశేఖర్, వంగేటి గోవర్ధన్, శ్రీరాం ఈశ్వరయ్య, దోమకుంట్ల నందయ్య, భూపతి లక్ష్మీనారాయణలు, ఆకుల ప్రభాకర్, దొడ్డ వేణు, మల్యాల రాజు, సింగిరికొండ వేణుగోపాల్, రావుల సతీష్, పిన్నం రామనాథం, ఇరుకుల వీరలింగం, శ్రీరాముల కార్తీక్, ప్రచార కమిటీ బాధ్యులు భీరం నాగిరెడ్డి, రాజేంద్రప్రసాద్ రెడ్డి, కందుల శ్రీనివాస్ గౌడ్, మల్యాల వినయ్ కుమార్, గురుస్వాములు సంజీవరావు, యాదగిరి, భరత్ కుమార్, పూల శ్రీదర్, భీరం రవీందర్ రెడ్డి, ఆలయ సిబ్బంది దేశి రాము, మర్రి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి



పినపాక నియోజకవర్గం డిసెంబర్06(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం, సారపాకలో నాడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఏడుగురు సభ్యులతో కూడిన డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్ గా సుమారు 60 దేశాల రాజ్యాంగాలను పరిశీలించి 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు శ్రమించి రాజ్యాంగాన్ని తయారు చేశారని అన్నారు అంటరానితనం నిర్మూలించడం కోసం, బడుగు బలహీన వర్గాల వారి అభ్యున్నతికి కృషి చేశారన్నారు. ఆయన ఆశయాలు నెరవేర్చవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షుడు బెల్లంకొండ వాసుదేవరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోమటిరెడ్డి మోహన్ రెడ్డి, ఇంగువా రమేష్, భూర్గంపహాడ్ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పూలపెల్లి సుధాకర్ రెడ్డి, దేవి రెడ్డి వెంకట్రామిరెడ్డి, దుగ్గెంపూడి వెంకటరెడ్డి, మాదినేని నాగేశ్వరరావు, ఎస్కే రహీం ఖాన్, డాక్టర్ లాలయ్య, భూక్య లక్ష్మణ్, రాయల దుర్గారావు, పాలకుర్తి ప్రభాకర్, శివాల రవికుమార్, పవన్, రామారావు,ఏసు, సాంబశివరావు, సుందరం, తదితరులు నివాళులర్పించారు.

# ప్రజల్లో అసంతృప్తి లేదని నిరూపించుకునే ప్రయత్నం చేస్తుండ్లు

## మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 06(వుదయం ప్రతినిధి) ఏడాది కాలంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై ప్రజల్లో నెలకొన్న అసంతృప్తిని లేదని నిరూపించుకునేందుకు పాలకులు అనేక ప్రయత్నాలు చేస్తున్నారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. కాంగ్రెస్ ప్రజా వంచన దినాల్లో బాగంగా శుక్రవారం కాటారం మండల కేంద్రంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అనంతరం నిరసన కార్యక్రమం భూపాలపల్లి జిల్లా పరిషత్ మాజీ ఛైర్పర్సన్ జక్కు శ్రీ హర్షిని రాకేష్ తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో ప్రజల్లో అసంతృప్తినెలకొందని, ఓ వైపు ప్రజలు తిరుగబడుతుంటే ప్రజల్లో తమపై విశ్వాసం ఉందని చాటిచెప్పుకునేలా సభలు నిర్వహిస్తూ జనాలను తరలిస్తున్నారని ఆయన విమర్శించారు. అధికారంలోకి వచ్చి ఏడాది కాలంలోప్రజలకు ఏం చేశారని విజయోత్సవాలు చేసుకుంటాండ్లో సమాధానం చెప్పాలన్నారు. ఆరు గ్యారెంటీల్లో మహిళలను, రైతులను, నిరుపేదలను మోసం చేసినట్లే విద్యార్థులను, యువతను దగా చేశారని ఆయన అసహనం వ్యక్తం చేశారు. మానీఫెస్టో కమిటి చైర్మన్‌గా 420హమీలకు రూపకల్పన చేశామని గొప్పలు చెప్పుకునే మంథని ఎమ్మెల్యే తన నియోజకవర్గంలో ఏ ఒక్క పథకం అమలు చేయలేదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన నిర్వాసితులకు కేసీఆర్ ప్రభుత్వం సరైన పరిహారం ఇవ్వలేదని, తాము అధికారంలోకి వస్తే ఎక్కువ పరిహారం ఇప్పిస్తామని మానీఫెస్టోలో పొందుపర్చిన మంథని ఎమ్మెల్యే అధికారంలోకి రాగానే ఆ హామీని మర్చిపోయాడని ఆయన ఎద్దేవా చేశారు. కనీసం భూనిర్వాసితుల ఊసే ఎత్తడం లేదన్నారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వస్తే ఫార్మాసిటీలు లేకుండా చేస్తామని చెప్పి ఈనాడు ఫార్మాసిటీల కోసం స్వయంగా ముఖ్యమంత్రి నియోజకవర్గంలోనే రైతుల భూములు లాక్కునే ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన వివరించారు. పథకాలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందుకేనా విజయోత్సవ సంబరాలు నిర్వహించుకుంటున్నారని ఆయన విమర్శించారు. ప్రభుత్వ పనితీరును ప్రశ్నిస్తే కేసులు పెట్టడం, రౌడీలుగా చిత్రీకరించడం అలవాటుగా మారిందని, అలాంటి కేసులకు భయపడేది లేదన్నారు. ఇన్నాళ్లు పోలీసులు బీఆర్ఎస్ పార్టీకి వత్తాసు పలుకుతున్నారని ఆరోపణలు చేశారని,కానీ కాటారంలాంటి ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పితేనే పోలీసులు ఫిర్యాదులు తీసుకునే పరిస్థితులు నెలకొన్నాయని ఆయన అన్నారు. ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన నిలబడి పోరాటం చేస్తుంటే సంక్రాంతికి రైతు భరోసా ఇస్తామంటూ ప్రకటించారని అన్నారు. రైతు బంధు తీసేసి రైతులకుతీరని అన్యాయం చేశారన్నారు. కేవలం సన్నరకం వడ్లకే బోనస్ ప్రకటించిన ప్రభుత్వం మిగతా పంటలు సాగు చేసేవాళ్లు రైతులు కారా అని ఆయన ప్రశ్నించారు. నియోజకవర్గంలోని అనేక ప్రాంతాల్లో మిర్చి, పత్తితో పాటు రకరకాల పంటలు సాగు చేస్తుంటారని, అలాంటి వాళ్లకు సైతం బోనస్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రైతుబంధు ఇస్తే అన్ని రకాల పంటల సాగుకుఉపయోగించుకునే వారని, కానీ కేవలం సన్నవడ్లకు ఇవ్వడంతో రైతులకు నష్టమేనని ఆయన అన్నారు. ప్రజల్లో తమ ప్రభుత్వంపై వ్యతిరేకత లేదని వందల కోట్లు పెట్టి సభలు పెడుతున్నారని, ఆనాడు ఈ ప్రాంతంలో బహిరంగ సభ పెట్టి ప్రజలు తెలంగాణ కోరుకుంటలేరని చెప్పేలా ఆనాటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డితో సభ పెట్టించారని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలపై కాంగ్రెస్ ప్రజావంచన దినాలు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో ఏ వర్గాన్ని వదలకుండా కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని, ఇప్పటి వరకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి పూర్తిగా అమలు చేయని ఘనత సీఎం రేవంత్‌రెడ్డికే దక్కుతుందన్నారు. నయవంచన ప్రభుత్వంపై పోరాటం చేసి మెడలు వంచాలని, లగచర్ల, నిర్మల్ తరహాలో ప్రజల తిరుగుబాటు తప్పదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అయనతోపాటు బిఆరెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి



రాయపర్తి డిసెంబర్ 6 (వుదయం ప్రతినిధి ): మండలం,సూర్య తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మునావత్ రవి కూతురు ప్రియ అరుణ్ ల వివాహ మహోత్సవంలో పాల్గొని పాలకుర్తి నియోజకవర్గం మామిడాల యశస్విని రెడ్డి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు నూతన వధూవరులను తొర్రూరు బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు బాన్సా నాయక్, మండల నాయకులు డెంటల్ గోవర్ధన్ రెడ్డి, ఏసి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, యాకూబ్ నాయక్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్**



చెన్నూరు డిసెంబర్ 06వు దయం : జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి కనీస మద్దతు ధరతో వరి ధాన్యంకొనుగోలు చేస్తుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ది పొందాలని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని చెన్నూర్ మండలం కిష్టంపేట, ఆస్నాద్, భీమారం మండలం పోలంపల్లి గ్రామాలలోఐ.కె.పి., ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగాసందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుసంక్షేమంలో భాగంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి క్వింటాల్ ఏ గ్రేడ్ రకానికి 2 వేల 320 రూపాయలు, సాధారణరకానికి 2 వేల 300 రూపాయలు చెల్లిస్తుందని, సన్నరకం ధాన్యానికి మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు 500 రూపాయలబోనస్ అదనంగా ఇస్తుందని తెలిపారు. జిల్లాలో 315 కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలుచేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే సమయంలో నిబంధనలను పాటించాలని, తేమ శాతం, తాలు, మట్టి గడ్డలు లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలని తెలిపారు. కొనుగోలుకేంద్రాలలో రైతుల కొరకు త్రాగునీరు, నీడ, ఇతర సౌకర్యాలను కల్పించడం జరిగిందని, గన్ని సంచులు, టార్పాలిన్ కవర్లనుఅందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి నల్గొండ జిల్లాలో మిగిలిపోయిన, పెండింగ్ ప్రాజెక్టులన్నింటిని పూర్తి చేస్తాం

**రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రాఫి శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నాల ప్రభాకర్**

**ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లా పర్యటన సందర్భంగా రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రాఫి శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నాల ప్రభాకర్ తో కలిసి బ్రాహ్మణ వెల్లేముల బాలెన్సింగ్ రిజర్వాయర్ ను పరిశీలన**

**రాష్ట్ర ముఖ్యమంత్రి ఆవిష్కరించనున్న బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు పైలాన్ ను, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ వద్ద నిర్వహించనున్న పూజా కార్యక్రమాల ఏర్పాట్లను పరిశీలన**





నల్లగొండ డిసెంబర్ 06(వుదయం ప్రతినిధి): రానున్న నాలుగు సంవత్సరాల కాలంలో ఉమ్మడి నల్గొండ జిల్లాలో మిగిలిపోయిన, పెండింగ్ ప్రాజెక్టులన్నింటిని పూర్తి చేస్తామని రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. ఈనెల 7న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లా పర్యటన సందర్భంగా శుక్రవారం అయన రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రాఫి శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నాల ప్రభాకర్ తో కలిసి నల్గొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం నార్కట్ పల్లి మండలం బ్రాహ్మణ వెల్లేముల బాలెన్సింగ్ రిజర్వాయర్ ను సందర్శించి రాష్ట్ర ముఖ్యమంత్రి ఆవిష్కరించనున్న బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు పైలాన్ ను, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ వద్ద నిర్వహించనున్న పూజా కార్యక్రమాల ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కలల ప్రాజెక్టు అని ,ముఖ్యంగా కరువు ప్రాంతమైన బ్రాహ్మణ వెల్లేములకు ఉదయ సముద్రం ద్వారా లక్ష ఎకరాలకు సాగు నీరు అందించే బ్రాహ్మణవెల్లేముల ప్రాజెక్టు గొప్ప విషయమని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శనివారం బ్రాహ్మణవెల్లేముల ప్రాజెక్టుకు ఉదయ సముద్రం నుండి బ్రాహ్మణ వెల్లములకు 0.3 టిఎంసి నీటిని విడుదల చేయనున్నారని తెలిపారు. బ్రాహ్మణ వెల్లేములకు సంబంధించి నిధులు, అనుమతులు, టెక్నికల్ శాంక్షన్ అన్నింటిని యుద్ధ ప్రాతిపదికన మంజూరు చేస్తామని, వారం రోజుల్లో 50 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఇందుకుగాను మిగిలిపోయిన 730 ఎకరాల భూసేకరణ కూడా పూర్తి చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా సాగునీరు ఇస్తామని ,ఈ ప్రాంతంలో మొదటి విడుతన 50000 ఎకరాలకు సాగునీరు రావడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు. తాము ఆధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని ప్రాజెక్టుల పూర్తికి కంకణం కట్టుకున్నామని, ప్రత్యేకించి నల్గొండ జిల్లాను సస్యశ్యామలం చేసే ఎస్ఎల్ బీసీ టన్నెల్ పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఈ టర్మ్ లోనే ఎస్ఎల్ బీసీ టన్నెల్ పూర్తి చేస్తామని ,ఎస్ఎల్ బీసీ ద్వారా శ్రీశైలం డెడ్ స్టోరేజ్ నుండి కూడా నీరు తీసుకోవచ్చని,ఎస్ ఎల్ బి సి ద్వారా 3 లక్షల ఎకరాలకు పైగా ఎకరాలకు సాగునీరు అందించవచ్చని, ఇటీవల ఎస్ ఎల్ బి సి టన్నెల్లు మిషన్ కు బేరింగ్ ను అమెరికా నుండి తెప్పిస్తున్నామని, ఎస్ ఎల్ బి సి టన్నెల్ పనులు రెండువైపులా యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఎస్ ఎల్ బి సి టన్నెల్ నిర్మాణం పూర్తయితే ఉదయ సముద్రానికి గ్రావిటీ ద్వారా సాగునీరు అందుతుందని ఆయన చెప్పారు. తమ హయాంలోనే ఉమ్మడి నల్గొండ జిల్లాలో మిగిలిపోయిన పెండింగ్ ప్రాజెక్టులు అన్నింటిని పూర్తిచేస్తామని మంత్రి తెలిపారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రాఫి శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రారంభమైన బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు గత ప్రభుత్వ కాలంలో అసలు పట్టించుకోలేదని, ఇప్పుడు కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రాజక్ట్ పూర్తి కావడం సంతోషంగా ఉందని ,పూర్తి ఎడారి ప్రాంతమైన బ్రాహ్మణ వెల్లేముల చుట్టుపక్కల 1500 ఫీట్లలో బోర్లు వేసిన చుక్క నీరు పడలేదని, అలాంటిది ఇప్పుడు ప్రాజెక్టులోకి నీరు వస్తే చుట్టుపక్కల బోర్లు రీఛార్జ్ అయ్యి 2 పంటలు పండడానికి అవకాశం ఉందని, అలాంటి ప్రాజెక్టుకు రాష్ట్ర ముఖ్యమంత్రి, నీటిపారుదల శాఖ మంత్రి బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టుకు పూర్తి సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాజెక్టులోకి నీరు రావడం వల్ల చుట్టుపక్కల భూముల ధరలు పెరుగుతాయని ఆయన అన్నారు. అలాగే ఎస్ఎల్బీసీ టన్నెల్ నిర్మాణం సైతం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు తన వంతు కృషి చేస్తున్నామని, దీంతో నల్గొండ జిల్లా మొత్తం సస్యశ్యామలం అయ్యేందుకు ఆస్కారం ఉందని అన్నారు. రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ,అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ ,జిల్లా ప్రాజెక్టుల సీఈ అజయ్ కుమార్, సిఈ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డిఓ అశోక్ రెడ్డి తదితరులు ఉన్నారు.

### బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలి.

**బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య.**

ఖానాపురం డిసెంబర్ 6 వుదయం ప్రతినిధి.నేడు శనివారం ఉదయం 10:30 గంటలకు నర్సంపేట సిటిజన్ క్లబ్ లో నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనరసయ్య బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు ఉదయం గం 10:30 గంటలకు సిటిజన్ క్లబ్ లో నిర్వహించే నియోజకవర్గస్థాయి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి మండలంలోని 20 గ్రామపంచాయతీల పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు సకాలంలో సమావేశానికి హాజరుకావాలని ఆయన కోరారు.

### సార్వత్రిక ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలి



పెద్దవంగర, డిసెంబర్ 6 (వుదయం ప్రతినిధి):సార్వత్రిక ఎన్నికల ముందు పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి వెంటనే అమలు చేయాలని బీజేపీ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్, మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన సుధాకర్ యాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో పై బీజేపీ చార్జిషీట్ విడుదల చేసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిరుద్యోగులకు స్కిల్ డెవలప్మెంట్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు, గ్రామీణాభివృద్ధికి ప్రతి గ్రామ పంచాయతీ ఏటా 25 లక్షల కేటాయింపు, మినీ టెక్స్ టైల్స్ పార్క్ ఏర్పాటు వంటి అంశాలతో అధికారంలోకి వచ్చిన ఎమ్మెల్యే నేటివరకు ఎలాంటి పనులకు ప్రతిపాదనలు పంపకపోవడం శోచనీయమని అన్నారు. ప్రశ్నించిన వారిని కేసులు పెట్టడం పరిపాటిగా మారిందన్నారు. ఛార్జ్ షీట్ -1 తరువాత స్థానిక సమస్యలపై ఇదే ఉద్యమాన్ని కొనసాగిస్తామని అన్నారు. కార్యక్రమంలో పాలకుర్తి సోషల్ మీడియా కో కన్వీనర్ కట్టోజ్ భాస్కర్, నాయకులు కోట కుమార్, పనికరి యాకయ్య, సుమన్, సాయికుమార్, అన్వేష్, పవన్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

### వివాహ వేడుకలో పాల్గొన్న ఏఎంసీ ఛైర్మన్



నిజాంసాగర్, డిసెంబర్ 06 (వుదయం ప్రతినిధి): పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్ శుక్రవారం నిజాంసాగర్ మండలంలోని గోర్గల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కాస చిన్న సాయిలు కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

తమ శుభకార్యానికి హాజరైన ఏఎంసీ చైర్మన్ మనోజ్ కుమార్ కు చిన్న సాయిలు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ఆయన వారి ఆతిథ్యాన్ని స్వీకరించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు అశోక్ రెడ్డి కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

### క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జారె ఐటీడీఏ పీ.ఓ,





దమ్మపేట డిసెంబర్06(వుదయం ప్రతినిధి): దమ్మపేట మండలం అంకంపాలెం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినిలు ఆటల కోసం ప్రత్యేకంగా స్థలం లేనందువలన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ విషయం తెలుసుకొని ఆట స్థలం ఏర్పాటుకై ప్రత్యేక దృష్టి సారించి అదే గ్రామానికి చెందిన వగ్గెల జనార్ధన్ రావు ను, సంప్రదించగా వారికి పాఠశాల పక్కన ఉన్నటువంటి స్థలంలో కొంత భాగం విరాళం ఇచ్చారు ఆ స్థలాన్ని విద్యార్థినిల కోసం వినియోగంలో తీసుకొచ్చి ఈరోజు భద్రాచలం ఐటిడిఏ పిఓ బి రాహుల్ ఐఏఎస్ స్థలదాత వగ్గెల జనార్దన్ రావు తో కలసి క్రీడా స్థలాన్ని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చేతుల మీదుగా ప్రారంభించారు అనంతరం సమావేశం నిర్వహించి విద్యార్థులను ఉద్దేశించి ప్రముఖులు ప్రసంగించి స్థలదాత జనార్దన్ రావు ను ప్రత్యేకంగా అభినందించి ప్రభుత్వం తరపున పాఠశాల యాజమాన్యం తరపున కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఐటీడీఏ పీవో పాఠశాల విద్యార్థినులతో కలసి ఎమ్మెల్యే సీఈవో భోజనం చేశారు అనంతరం విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించిబహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలకాంగ్రెస్ పార్టీ నాయకులు, దమ్మపేట మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి శ్రీనివాస్ , స్థానిక కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు అధికారులు మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు%జ

# ప్రజా పాలన విజయోత్సవంలో మొక్కలు నాటిన మున్సిపల్ కమిషనర్ టి మోహన్



మెట్ పల్లి డిసెంబర్ 06 (వుదయం విలేకరి) ప్రజా పాలన విజయోత్సవంలో భాగంగా వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు మెట్పల్లి మున్సిపల్ కమిషనర్ టి మోహన్ ద్వారా శాస్త్రి చౌరస్తా ఫౌంటేషన్లో నేషనల్ హైవే రోడ్డులో డివైడర్ పై పూల మొక్కలను డిజైన్ మొక్కలను నాటడం జరిగింది. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ శాస్త్రి చౌరస్తా ఫౌంటేషన్ లో మొక్కలు నాటి నీరు పట్టడం జరిగిందని తెలిపారు మెట్పల్లి మున్సిపాలిటీ పరిధిలో డివైడర్ల పైన పూల మొక్కలు డిజైన్ మొక్కలు నాటడం జరుగుతుందని తెలిపారు మెట్పల్లిని పచ్చదనంగా తీర్చిదిద్దుతామని తెలిపారు ప్రతిరోజు మొక్కలకు నీరు పోయవలెనని పిచ్చి గడ్డిని ఎప్పటికప్పుడు తొలగిస్తూ చెట్లను కటింగ్ చేస్తూ సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని అధికారులకు ఆదేశించారు ప్రతి ఒక్కరు ఇంటి ముందర ఇంటి లోపల ఖాళీ స్థలంలో మొక్కలు నాటి ఆ మొక్కలకు ప్రతిరోజు నీరు పోయాలని కోరారు మెట్పల్లి మున్సిపాలిటీని వన మహోత్సవంలో పచ్చదనంగా తీర్చిదిద్దుతామని పారిశుద్ధ్య విషయంలో మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు ఈకార్యక్రమంలో డిఈ నాగేశ్వరరావు ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ నిజాం అశోక్ నరేష్ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు

# బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు...



కోరుట్ల డిసెంబర్ 06 (వుదయం ప్రతినిధి) డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంలో తహసీల్ చౌరస్తా వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగ విధానం వల్లనే పేద బడుగు బలహీన మైనారిటీ వర్గాల ప్రజలకు సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందుతున్నాయని రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరు గౌరవించాలని కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పేర్కొన్నారు ఈసందర్భంగా దావ వసంత సురేష్ మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ%శీ%లోని ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని కేసీఆర్ హైదరాబాద్ లో 125ఫిట్ల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారని ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజ్యాంగ విలువలకు వ్యతిరేకంగా పాలన చేస్తున్నారని అక్రమ అరెస్టులు చేస్తూ భయానక వాతావరణం సృష్టిస్తున్నారన్నారు ఈకార్యక్రమంలో అర్బన్ బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు తుమ్మ గంగాధర్ రూరల్ మండలం పార్టీ అధ్యక్షులు ఆయిల్నేని ఆనంద్ రావు సారంగాపూర్ మండల పార్టీ అధ్యక్షులు తెలు రాజు జగిత్యాల పట్టణ ఉపాధ్యక్షులు వొళ్లెం మల్లేశం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శీలం ప్రియాంక ప్రవీణ్ మాజీ మండల పరిషత్ అధ్యక్షులు మారు సాయిరెడ్డి నాయకులు పడిగేలా గంగారెడ్డి సాగి సత్యం రావు ఎలామాద్రి కిషోర్ నక్క గంగాధర్ కొండపలుకుల సన్నిత్ రావు భగవాన్ ప్రతాప్ రహమాన్ గాజుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి...

**–అంబేద్కర్ సూచించిన మార్గంలో పయనించాలి...**

**–జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**



కోరుట్ల డిసెంబర్ 06 (వుదయం ప్రతినిధి) భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగం నిర్మాత సమసమానత్వం కొరకు పోరాడిన మహానుభావుడని ఆయన ఆలోచన భావాలను సిద్ధాంతాలు అందరూ కలిసి ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలియజేశారు అందరూ కూడా ఆయన సూచించిన మార్గంలో పయనించాలని ఆకాంక్షించారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తిని ఆదర్శాలను అధ్యయనం చేస్తూ సంఘటితంగా ప్రజలందరూ కలిసి పనిచేస్తే అన్ని రంగాలలో ఏదైనా సాధించగలమని అదేవిధంగా జిల్లా అధికార యంత్రాంగం రాజ్యాంగం ద్వారా ప్రజలకు కల్పించిన అవకాశాలను అందించడంలో కృషి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ డిఎస్ లతా జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ హనుమంతరావు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర పండుగగా ప్రజాపాలన విజయోత్సవాలు...

**–కోరుట్ల అసెంబ్లీ ప్రజా పాలన విజయోత్సవాల కో ఆర్డినేటర్ బాస వేణుగోపాల్ యాదవ్**



కోరుట్ల డిసెంబర్ 06 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావుల ఆదేశాల మేరకు కోరుట్ల నియోజకవర్గానికి సంబంధించి ప్రజా పాలన విజయోత్సవాలను కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధిష్టానం నియమించిన కోరుట్ల అసెంబ్లీ ప్రజా పాలన విజయోత్సవాల కోఆర్డినేటర్ బాస వేణుగోపాల్ యాదవ్ విచ్చేయగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయనకు స్వాగతం పలికారు అనంతరం బాస వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రతి మహిళ మహాలక్ష్మి పథకం ద్వారా చాలా సంతోషంగా ఉచితంగా ప్రయాణం చేస్తున్నారని గృహలక్ష్మి పథకం ద్వారా జీరో కరెంట్ బిల్ ద్వారా లబ్ధి పొందుతున్నారని పేద ప్రజలకు డబ్బు ఆదా అవుతుందని గత ప్రభుత్వం బిఆర్ఎస్ కేంద్రంలోని బిజెపి గ్యాస్ ధరలను విపరీతంగా పెంచాలని కాంగ్రెస్ ప్రజా పాలనలో గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకే అందుకొని ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 55 ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు 25 లక్షల మంది రైతు కుటుంబాలకు 21 వేల కోట్ల మేరకు రుణమాఫీ చేసిన చరిత్ర దేశంలో ఏదైనా రాష్ట్రము ఉందంటే అది కేవలం తెలంగాణ ప్రజా ప్రభుత్వం మాత్రమే అన్నారు సన్న రకం వరి ధాన్యానికి 500 రూపాయలు బోనస్ ప్రకటించి వ్యవసాయాన్ని పండుగ చేశామని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గల్ఫ్ కార్మికుల సంక్షేమ కోసం కృషి చేస్తుందని గల్ఫ్ దేశాలలో మృతి చెందిన ఒక్కొక్క కుటుంబానికి 5 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా అందిస్తుందన్నారు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు గల్ఫ్ కార్మికులను ఏనాడు పట్టించుకున్న సందర్భం లేదన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అసమర్థత పాలన వల్ల రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రథసారథి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గం అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా ఉంచడం ఖాయమన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ జిల్లా కిసాన్ కాంగ్రెస్ సెల్ ఉపాధ్యక్షులు ఏలేటి శశిధర్ రెడ్డి జిల్లా కిసాన్ సెల్ కార్యదర్శి పోతుగంటి శంకర్ గౌడ్, కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుల్లూరి వెంకటేష్ గౌడ్ అయిలాపూర్ ప్యాక్స్ చైర్మన్ చింతకుంట సాయిరెడ్డి మల్లాపూర్ మండల మార్కెట్ కమిటీ చైర్మన్ అనతడుపుల పుష్పలత నర్సయ్య ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూడా శ్రీకాంత్ రెడ్డి ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దూడ బాపురెడ్డి పల్లపు రాజు జక్కుల రాజం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుల ఏలేటి మహిపాల్ రెడ్డి మండల బీసీ సెల్ అధ్యక్షులు ముఖ్యర లింబాద్రి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హరీష్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మంథని గంగా నర్సయ్య కోరుట్ల నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి గరిపెల్లి అజయ్ కోరుట్ల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి సరికెళ్ల నరేష్ కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ముక్కెర రాజేష్ కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షులు సైదుగంగాధర్ కోరుట్ల మండల మాజీ జడ్పిటిసి తోట గంగాధర్ మండలంలోని వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు నక్క సుధీర్ మరిపెల్లి జనార్ధన్ ఆర్మూర్ గంగాధర్ చిట్టిబాబు శంకర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుభాష్ రెడ్డి నగునూరి గంగాధర్ ఆవునూరి కాశిరెడ్డి కూర్మ తిరుపతిరెడ్డి గడ్డం హన్మక్క ఎనగందుల పద్మ రసూల్ మహేష్ తోట మహేష్ పల్లపు అశోక్ అదీ పొట్ట ఉపేందర్ సుందరగిరి శివ బింగిసారం శివప్రసాద్ చిరాగ్ రాజశేఖర్ చంద్రమౌళి గంగాధర్ బక్కన్న సాగర్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు


# సమగ్ర ఇంటింటి సర్వే డాటా ఎంట్రీని ఆకస్మికంగా తనిఖీ...

**–జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**



మెట్ పల్లి డిసెంబర్ 06 (వుదయం ప్రతినిధి) మెట్ పల్లి మల్లాపూర్ రాయికల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమగ్ర ఇంటింటి సర్వే డాటా ఎంట్రీని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ శుక్రవారం మండల ఎంపీడీవో కార్యాలయంలో సమగ్ర కుటుంబ సర్వే డాటా ఆన్లైన్లో నమోదు చేసిన ఎంట్రీ డేటాను పరిశీలించారు అనంతరం వార్డుల వారీగా పకడ్బందీగా ఆన్లైన్లో తప్పులు లేకుండా నమోదు ప్రక్రియ చేయాలని ఆదేశించారు అలాగే వార్డులో ఉండవలసిన డాటా కంటే ఎక్కువ మంది నమోదు అయినట్లయితే జాబితాను మళ్లీ యధావిధిగా వార్డు వారిగా సరి చేసి ఈరోజు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో కలెక్టర్ బీ సత్యప్రసాద్ తోపాటు మెట్ పెల్లి ఆర్డీఓ శ్రీనివాస్ ఎంపీడీవో లు ఎమ్మార్వో లు ఎంపీఓలు మండల సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# సీనియర్ సిటిజన్స్ మెట్ పల్లి డివిజన్ కోశాధికారి గా ప్రభాకర్ రావు



మెట్ పల్లి డిసెంబర్ 06 (వుదయం విలేఖరి) తెలంగాణ అల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ మెట్ పల్లి డివిజన్ కోశాధికారిగా మెట్ పల్లి పట్టణానికి చెందిన వెల్మల ప్రభాకర్ రావు కు రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ నియామక ఉత్తర్వులు అందజేశారు మెట్ పల్లి డివిజన్ సీనియర్ సిటీజన్స్ అధ్యక్ష కార్యదర్శుల సిఫార్సు మేరకు అసోసియేషన్ లో అంకిత సేవలు అందిస్తున్న ప్రభాకర్ రావు ను డివిజన్ కోశాధికారి గా నియమించినట్లు ప్రకటించారు ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు హరిఅశోక్ కుమార్ ను డివిజన్ కోశాధికారి గా నియమితులైన ప్రభాకర్ రావు ను మెట్ పల్లి డివిజన్ నాయకులు సన్మానించారు ఈకార్యక్రమంలో మెట్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఒజ్జల బుచ్చిరెడ్డి కార్యదర్శి సౌడాల కమలాకర్ కార్యవర్గ ప్రతినిధులు పాల్గొన్నారు

# డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు..



మెట్ పల్లి డిసెంబర్ 06 (వుదయం విలేఖరి) డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం జువ్వాడి నర్సింగరావు స్వగృహం జువ్వాడి భవన్ లో కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావుల ఆదేశాల మేరకు మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిప్పరెడ్డి అంజి రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్గం గంగాధర్ ఇల్లెందుల రమేష్ లు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు ఈకార్యక్రమంలో కౌన్సిలర్ యమ రాజయ్య జాకీర్ పొన్నాల ఎల్లేష్ బుర్ర మహేందర్ ప్రసాదు శ్రీధర్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సుప్రీం కోర్టులో గ్రీవెన్స్ దాఖలు చేసిన ముసవ్విర్



కోరుట్ల డిసెంబర్ 06 (వుదయం ప్రతినిధి) హైదరాబాద్ లోని బార్కస్ వైనార్టీ బాలుర కళాశాలలో ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతి లపై జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన పాత్రికేయుడు అబ్దుల్ ముసవ్విర్ సుప్రీం కోర్టులో గ్రీవెన్స్ దాఖలు చేశారు ఈసందర్భంగా అబ్దుల్ ముసవ్విర్ మాట్లడుతూ గత 10 సంవత్సరాల నుండి అనుభవజ్ఞులైన మంచి ఉపాధ్యాయులతో బార్కస్ వైనార్టీ బాలుర బర్కస్ కళాశాలలో ఎంపీసీ బైపిసి ఎంఇసి సిఇసి విద్యార్థులకు నీట్%ఎ%ఎంసెట్ క్లాట్ చార్టెడ్ అకౌంట్ విద్య కొరకు మంచి శిక్షణతో పాటు విద్యను బోధిస్తున్నారని కానీ గత కొన్ని రోజుల క్రితం చేపట్టిన ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతి జరుగడంతో విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు కళాశాల విద్యార్థులకు నీట్ క్లాస్ బోధించే ఉపాధ్యాయులను బదిలీ చేస్తూ పాఠశాలలో బోధించే ఉపాధ్యాయులకు పదోన్నతి కల్పించుతూ ఈ బార్కాస్ కళాశాల లో బదిలీ చేయడం జరిగిందన్నారు తమ పిల్లల భవిష్యత్తు పట్ల ఆందోళన చెందిన విద్యార్థుల సంరక్షకుడు అబ్దుల్ ముసవ్విర్ ఢిల్లీలోని సుప్రీం కోర్టులో గ్రీవెన్స్ దాఖలు చేయగా కోర్టు అంగీకరించినట్లు తెలిపారు

# నూతన యూత్ కాంగ్రెస్ నేతలను సన్మానించిన బర్కత్ పుర యూత్ కాంగ్రెస్ నేతలు



మెట్ పల్లి డిసెంబర్ 06 (వుదయం విలేఖరి) మెట్ పల్లి పట్టణ బర్కత్ పుర యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన మొహమ్మద్ మోసిన్ మెట్ పల్లి మైనార్టీ జనరల్ సెక్రెటరీగా ఎన్నికైన తైసీన్ ఖాన్ మెట్ పల్లి మండల వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన మొహమ్మద్ అలీమ్ లను శుక్రవారం బర్కత్ పుర యూత్ కాంగ్రెస్ నేతలు పూలమాలలు శాలువాలతో సన్మానించారు ఈకార్యక్రమంలో మహ్మద్ ఫసివోద్దీన్ షేక్ మక్సుద్ షేక్ పాషా అడ్వకేట్ వెంకటేష్ సమీర్ ఎత్ సామ్ ఇలియాస్ ఫయాజ్ ఆదిల్ శేరీ తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలి...

**–కోరుట్లలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 86వ జయంతి వేడుకలు...**



కోరుట్ల డిసెంబర్ 06 (వుదయం ప్రతినిధి) డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని పలువురు వక్తలు కోరారు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 86వ వర్ధంతి సందర్భంగా కోరుట్ల మున్సిపల్ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి మున్సిపల్ చైర్పర్సన్ అన్నం లావణ్య అనిల్ ఆర్డిఓ జివాకర్ రెడ్డి తహసిల్దార్ ఇట్యాల కిషన్ మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు కౌన్సిలర్లు మోర్తాడ్ లక్ష్మీనారాయణ బలిజ పద్మా రాజారెడ్డి లతో పాటు పలు పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు అంబేద్కర్ సంఘ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే ప్రస్తుతం మనం అన్ని హక్కులను పొందగలుగుతున్నామన్నారు ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని వారు కోరారు జయంతి వర్ధంతి కార్యక్రమాలు చేయడమే కాకుండా అంబేద్కర్ సిద్ధాంతాలు అంబేద్కర్ ఆలోచన విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు రాజ్యాంగాన్ని రక్షించే బాధ్యత దేశ ప్రజల అందరిపై ఉందన్నారు ఆయన సిద్ధాంతాలు తెలవని వారు లేనిపోని ఆరోపణలు చేస్తారని అలాంటి వారికి జ్ఞానోదయం కల్పించవలసిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు ప్రతి ఒక్కరూ చదువు కోవాలని జ్ఞానంతోనే అన్ని సాధించవచ్చునని అన్నారు రాజ్యాంగంతో పాటు అన్ని మత గ్రంథాలు చదవాలని తద్వారా ప్రస్తుత యువతకు సమాజం పట్ల అవగాహన పెరుగుతుందన్నారు అంబేద్కర్ ఒక కులానికి ఒక వర్గానికి చెందిన వాడు కాదని అంబేద్కర్ అందరు వాడని అన్నారు దేశ నాయకులు కులాల కోసం పని చేయలేదని దేశం కోసం పని చేశారని గుర్తు చేశారు ఎవరి వర్ధంతి జయంతులైన ప్రజలందరూ కలిసికట్టుగా నిర్వహించాలని కోరారు ఈ వర్ధంతి వేడుకల్లో రాష్ట్ర నాయకులు ఉయ్యాల నర్సయ్య బలిజ రాజారెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ బద్ది మురళి మున్సిపల్ మేనేజర్ చిట్యాల శ్రీనివాస్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ డివిజన్ అధ్యక్షులు ఉయ్యాల శోభన్ కోశాధికారి భూపెల్లి నగేష్ మాదిగ సంఘ అధ్యక్షులు శనిగారపు రాజేష్ మగ్గిడి వెంకటి గంగా నర్సయ్య రాస భూమయ్య చిట్యాల లచ్చయ్య సామల వేణుగోపాల్ లక్ష్మణ్ మోర్తాడ్ రాజశేఖర్ దశరథం దేవదాస్ బలిజ సంతోష్ కుమార్ ఉయ్యాల శేఖర్ అంబేద్కర్ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా ఆరట్టు ఉత్సవం...



కోరుట్ల డిసెంబర్ 06 (వుదయం ప్రతినిధి) కేరళ సంప్రదాయం ప్రకారం ప్రతి యేటా నిర్వహిస్తున్న అరట్టు మహోత్సవం కోరుట్ల అయ్యప్ప స్వామి దేవాలయంలో శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు స్థానిక శ్రీ మహాదేవ స్వామి దేవాలయంలో గల కోనేరులో అయ్యప్పస్వామి ఉత్సవ మూర్తికి పాలెపు రాముశర్మ వైదిక నిర్వహణలో పంచామృతాలతో అభిషేకాలు మంగళ స్నానాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు అనంతరం అయ్యప్పస్వామి ఉత్సవమూర్తి రథోత్సవం శోభయాత్ర ద్వారా దీక్షాపరుల పేట తుళ్ళి ఆటలతో భజనలతో పట్టణ పురవీధుల గుండా అయ్యప్ప దేవాలయం వరకు నిర్వహించారు అన్నప్రసాద దాతగా యాదగిరి వరప్రసాద్ రావు - ఉమారాణి దంపతులు వ్యవహరించారు ఈకార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ గురుస్వామి ప్రధాన కార్యదర్శి తోట రాజు కోశాధికారి జుంబర్తి రమేష్ ఉపాధ్యక్షులు గట్ల ఆనంద్ నిమిషకవి నాగరాజు తులసి కృష్ణ సహాయ కార్యదర్శి కాసు క్రాంతి గెల్లె శ్రీనివాస్ చలిగంటి వినోద్ కుమార్ గౌరవ సలహా సభ్యులు మరిపెల్లి రవి గౌడ్ గడ్డం మధు ముక్కెర చంద్రశేఖర్ బెజ్జరపు రాజు గాజంగి లక్ష్మీపతి గెల్లె గంగాధర్ అల్వాల శ్రీనివాస్ బొమ్మ రాజేశం నేతి శ్రీకాంత్ వాన్కార్ రాజు కల్లూరి సాయి అయ్యప్ప దీక్షాపరులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి...

**–ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆగ సురేష్ కార్యదర్శి భూరం సంజీవ్**



మెట్ పల్లి డిసెంబర్ 06 (వుదయం విలేఖరి) భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మెట్పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా టీయూడబ్ల్యూజే ఐజేయు అధ్యక్షులు ఆగ సురేష్ కార్యదర్శి భూరం సంజీవ్ లు అన్నారు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని అంబేద్కర పార్కులో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో మెట్పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా టీయూడబ్ల్యూజే ఐజేయు సభ్యులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాణ ఫలితం ద్వారానే దేశంలో బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాణానికి ముందు కొల్హాపూర్ మహారాజా ఆర్థిక సహకారంతో 31 జనవరి 1920లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 'మూక్నాయక్' పక్ష పత్రికను ప్రారంభించి నిమ్నకులాల పోరాటాలు అంబేద్కర్ చేసిన ప్రసంగాలు రచనలు ఈ పత్రిక ప్రచురించేవారు విషయం పట్ల అవగాహనతో ఆధారాలతో పాఠకులు వాస్తవాలను గ్రహించి అంగీకరించే రీతిలో 'మూక్నాయక్" పత్రికను ఆయన నిర్వహించారు అంటరానితనం నిర్మూలన సంఘ సంస్కరణ మీద జరుగుతున్న చర్చలు వాద ప్రతివాదాలు ఈపత్రికలో ప్రచురించేవారని ఇలా అంబేద్కర్ పలు పత్రికలకు సంపాదకుడిగా పని చేశారని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు మహ్మద్ అజీమ్ మహ్మద్ అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ అంబేద్కర్ ప్రజల గుండె దివ్వెలు వెలిగించిన భానుడు..

**–భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్**



కోరుట్ల డిసెంబర్ 06 (వుదయం ప్రతినిధి) డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జగిత్యాల పట్టణ తాసిల్ చౌరస్తా వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ భోగ శ్రావణి అనంతరం భోగ శ్రావణి మాట్లాడుతూ నేడు ప్రపంచమంతా ఆ మహనీయుని స్మరించుకోవడానికి గల గొప్ప కారణం ఆయన ప్రపంచ మేధావిగా విస్తరించడమే గాక ఆయన అణగారిన ప్రజల గుండె దివ్వెలు వెలిగించిన భానుడు భారతదేశంలో వచ్చిన రాజకీయ పరిణామాలు అన్నింటికీ ఆయన బలమైన ముద్ర ఉంది భారత రాజ్యాంగ రూపకల్పంలో లౌకిక సామ్యవాద ప్రజాస్వామ్య భావాలను బౌద్ధత తాత్విక దృక్పథంతో మేలవించారు అంబేద్కర్ పోరాటమంతా బహుజనుల రాజ్యాధికార దిశగానే సాగింది ఈరోజు ఆయన వర్ధంతి సందర్భంగా ఆయనను స్మరించుకుంటూ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది అన్నారు ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి ఆమోదరాజు మాజీ పట్టణ అధ్యక్షులు వీరభత్తిని అనిల్ కుమార్ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబారి కళావతి మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు దురిశెట్టి మమత నాయకులు పవన్ సింగ్ గాదాసు రాజేందర్ వినీత్ గౌడ్ తరాల మహేష్ మంచి రాజేష్ దూలూరు వంశీ రవితేజ మామిడాల రాజగోపాల్ కూర్మ రమేష్ కవిత విష్ణు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ఈవిఎం వివి ప్యాడ్ గోదాం తనిఖీ...

**–జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**




కోరుట్ల డిసెంబర్ 06 (వుదయం ప్రతినిధి) ఎన్నికల ప్రధాన అధికారి ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లాలోని ధరూర్ క్యాంపు లో గల ఈవీఎం వివి ప్యాడ్ గోదాం ను శుక్రవారం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తనిఖీ చేశారు ఈ కార్యక్రమంలో గుర్తింపు పొందిన జాతీయ రాష్ట్ర రాజకీయ పార్టీల నాయకులు అదనపు కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లత జగిత్యాల అర్బన్ తహసిల్దార్ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు

